


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 22, మే 2026 | 16 పేజీలు




రైతులు

పండించిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, రైతు సంక్షేమమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు.

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

## చివరి గింజ వరకు మద్దతు ధరతో

# పంట కొనుగోలు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



## వైభవంగా సరస్వతి

# అంత్య పుష్కరాలు ప్రారంభం

పుష్కర స్నానం ఆచరించిన కంచి కామకోటి పీఠాధిపతి రాష్ట్ర మంత్రులు

మంథని ప్రభాతవార్త: మంథని నియోజకవర్గంలోని పవిత్ర కాళేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధిలోని సరస్వతి నది అంత్య పుష్కరాలను గురు వారం రాష్ట్ర ప్రభుత్వం వైభవంగా ప్రారంభిం చింది. పుష్కరాల తొలి రోజు ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుష్కర స్నానం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఆచరించారు. ఈ పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములతో పాటు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహా దారు శ్రీ గోవింద హరి తదితరులు పుణ్య స్నానాలు ఆచరించారు.



2లో



## శాంతిభద్రతల

2లో

# పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి...

రాత్రి, పగలు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశం...

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం : సీపీ గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల దైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. ఈ సందర్భం గా సీపీ మాట్లాడుతూ అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల స్థితిగతులను సమీక్షించారు.

## వార్తకు స్పందన

2లో

## కేంద్రీయ విద్యాలయ

# ఏర్పాటుకు స్థల పరిశీలన



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 21, మే 2026 | 16 పేజీలు



కేంద్రీయ విద్యాలయం

# జాడేది?

స్థల కేటాయింపులో వివాదం

విద్యాలయం ఏర్పాటుకు ఎవరి వైఖరి వారిదే

చల్ గల్‌లో ఏర్పాటు చేయడానికి ఎంపీ అరవింద్ ఉత్సాహం

నర్సింగాపూర్‌లో ఏర్పాటుకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్

ప్రభుత్వం నుండి 8 ఎకరాల భూమి అనుమతులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్ర ప్రభుత్వం జగిత్యాల జిల్లాలో ఏర్పాటు చేయబోతున్న కేంద్రీయ విద్యాలయం కి భూ కేటాయింపులో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య సమన్వయం కుదరకపోవడంతో ఇద్దరి మధ్య మాటలు యుద్ధం కొనసాగుతుంది. జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయం

2లో

చల్‌గల్ ను సందర్శించిన డైరెక్టర్ జనరల్ వాలాంతరి అనిత, కలెక్టర్ సత్యప్రసాద్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్రీయ విద్యాలయం జాడేది, స్థల కేటాయింపులో వివాదం అనే కథనంతో వార్త తెలుగు జాతీయ దినపత్రిక జిల్లా ఎడిషన్లో ఈనెల 21 గురువారం ప్రచురితం అయింది. దీంతో హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ అనిత జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లాలోని చల్ గల్ గ్రామ సమీపంలో ఉన్న వాలాంతరిని సందర్శించారు.

### శాంతిభద్రతల

# పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి...

**రాత్రి, పగలు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ఆదేశం...**

**పెండింగ్ కేసుల సత్వర పరిష్కారమే లక్ష్యం : సీపీ గౌష్ ఆలం**



**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆదేశించారు. గురువారం కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో సీపీ గౌష్ ఆలం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పెండింగ్ కేసుల డైరీలను సమర్పించి, కేసుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ అధికారులకు పలు కీలక సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. 2024 వరకు పెండింగ్‌లో ఉన్న పాత కేసులు, ఈ ఏడాది నమోదైన తీవ్రమైన నేరాల స్థితిగతులను సమీక్షించారు. ఆస్తి సంబంధిత నేరాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. నగరంలో **విజిబుల్ పోలీసింగ్** స్పష్టంగా కనిపించాలని, రాత్రి పగలు తేడా లేకుండా పెట్రోలింగ్ మరింత సమర్థవంతంగా నిర్వహించా లన్నారు. డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలి న్నారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని, వారి ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీలలో సరైన గుర్తింపు కార్డులు, ఫోన్ నంబర్లు సరిచూసుకున్న తర్వాతే గదులు అద్దెకు ఇవ్వాలని, నిబం ధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల జరిగిన నేపాలీ ముఠాల ఘటనలను దృష్టిలో ఉంచుకుని, కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా వివిధ రంగాలలో పనిచేస్తున్న 1000 మందికి పైగా ఉన్న నేపాలీల వివరాలను పోలీస్ స్టేషన్ల వారీగా రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. బ్యాంకులు, జ్యువలరీ వ్యాపార సంస్థల్లో సెక్యూరిటీ ఆడిట్ నిర్వహించి, భద్రతా ప్రమాణాలపై తగు సూచనలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, నంబర్ ప్లేట్ లేని వాహనాలపై **నాకాబందీ** కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా గ్రామాలు, వార్డులను సందర్శించి ప్రజలతో మమేకం కావాలని, సైబర్ నేరాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. మహిళా పోలీస్ సిబ్బందికి **బ్లూ కోల్ట్స్** విధులను కేటాయిం చాలని అధికారులను ఆదేశించారు. రానున్న బక్రీద్ పండుగను పురస్కరిం చుకుని పశువుల అక్రమ రవాణా జరగకుండా చూడా లని, ఎలాంటి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాల న్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా మరిన్ని సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, ఇదివరకే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, వాటి జియోట్యాగింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్, అదనపు డీసీపీ వెంకట రమణ, ఏసీపీలు శ్రీనివాస్, వేణుగోపాల్, శ్రీనివాస్ జి, విజయ కుమార్, వెంకటస్వామి, మాధవి, సతీష్, ప్రతాప్ లతోపాటు కమిషనరేట్ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# కనీస వేతనాల పెంపు..

**సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు భారీ లాభం**

**జూన్ 1 నుంచి పెరిగిన వేతనాల అమలు**

**30 వేల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులకు ఊరట**

**రెగ్యులర్ కార్మికులకు వర్తించని కొత్త నిర్ణయం**

**పీఎఫ్, గ్రాట్యుటీ సహా ఇతర ప్రయోజనాలు పెరిగే అవకాశం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం తాజాగా ప్రకటించిన కనీస వేతనాల పెంపు నిర్ణయం సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు భారీ ఊరటనివ్వనుంది. రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి రానున్న కొత్త కనీస వేతనాల విధానం వల్ల సింగరేణిలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్టు కార్మికుల నెలవారీ ఆదాయం పెరగనుంది. అయితే, సింగరేణి రెగ్యులర్ కార్మికులకు ఈ నిర్ణయం వర్తించదని కార్మిక సంఘాల నేతలు స్పష్టం చేస్తున్నారు. సింగరేణి సంస్థలో ఓపెన్‌కాస్ట్ గనులు, సివిల్ పనులు, రవాణా, లోడింగ్, క్లీనింగ్, భద్రత, నిర్వహణ వంటి విభాగాల్లో దాదాపు 30 వేల మందికి పైగా కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీరి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల చట్టం పరిధిలోకి వస్తాయి. ప్రభుత్వం తాజాగా జారీ చేసిన కొత్త వేతనాల ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు కేటగిరీ ఆధారంగా నెలకు రూ.16 వేల నుంచి రూ.20 వేల వరకు కనీస వేతనం అందనుంది. ఇప్పటి వరకు తక్కువ వేతనాలతో జీవన భారం మోయాల్సి వచ్చిన కార్మికులకు ఈ నిర్ణయం ఆర్థికంగా ఊరటనివ్వనుంది. ముఖ్యంగా పెరుగుతున్న ధరలు, కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య వ్యయాల మధ్య ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులకు ఈ పెంపు కొంత భరోసానిస్తుందని కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు. కేవలం నెలవారీ జీతమే కాకుండా, పీఎఫ్, గ్రాట్యుటీ, బోనస్ వంటి ఇతర ప్రయోజనాలు కూడా పెరిగే అవకాశముంది. బేసిక్ వేతనం పెరగడం వల్ల పీఎఫ్ జమ మొత్తం పెరగడంతో పాటు, భవిష్యత్తులో కార్మికులకు అందే గ్రాట్యుటీపై కూడా సానుకూల ప్రభావం పడనుంది. దీంతో దీర్ఘకాలికంగా కూడా కార్మికులకు లాభం చేకూరుతుందని భావిస్తున్నారు. ఇక సింగరేణి రెగ్యులర్ కార్మికులకు మాత్రం ఈ నిర్ణయంతో ప్రత్యక్ష లాభం ఉండదని అధికారులు చెబుతున్నారు. ఎందుకంటే వారి వేతనాలు రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల ఆధారంగా కాకుండా, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 'నేషనల్ కోల్ వేజ్ అగ్రిమెంట్ (ఎన్‌సీడబ్ల్యూఏ) ప్రకారం నిర్ణయించబడతాయి. దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు వర్తించే ఈ ఒప్పందాన్ని జేబీసీసీఐ ఆధ్వర్యంలో ప్రతి ఐదేళ్లకోసారి ఖరారు చేస్తారు. రెగ్యులర్ కార్మికుల జీతాలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాల కంటే చాలా ఎక్కువగా ఉండటంతో, తాజా పెంపు ప్రభావం వారిపై ఉండదని కార్మిక రంగ నిపుణులు చెబుతు న్నారు. అయితే కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెరగడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం జూన్ 1 నుంచి కొత్త వేతనాల అమలు చేపట్టనున్న నేపథ్యంలో, కాంట్రాక్టు ఏజెన్సీలు పెరిగిన వేతనాలను పూర్తిగా చెల్లించేలా సింగరేణి యాజమాన్యం పర్యవేక్షణ చేయాలన్న డిమాండ్ కూడా వినిపిస్తోంది. కార్మికులకు చట్టబద్ధమైన వేతనాలు అందేలా కఠిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

### చివరి గింజ వరకు

# మద్దతు ధరతో పంట కొనుగోలు

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, రైతు సంక్షేమమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో వివిధ కారణాలు చూపిస్తూ బస్తాకు 5 నుంచి 10 కిలోల కోతల పరిస్థితులు ఉండేవని, కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అలాంటి కోతలు, పరిమితులు అనుమతించబోమని స్పష్టం చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరి, మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన లారీలు, రవాణా ఏర్పాట్లు ప్రభుత్వం సిద్ధం చేసిందని మంత్రి వెల్లడించారు. అలాగే హమాలీలు, గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు తదితర మౌలిక సదుపాయాలు కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రైతులు కొంత సహనంతో అధికారులకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనవసర ఆందోళనలకు గురై తక్కువ ధరలకు పంటను అమ్ముకోవద్దని రైతులకు సూచించారు.





### వైభవంగా సరస్వతి

# అంత్య పుష్కరాలు ప్రారంభం

**పుష్కర స్నానం ఆచరించిన కంచి కామకోటి పీఠాధిపతి రాష్ట్ర మంత్రులు**

**మంథని ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలోని పవిత్ర కాళేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధిలోని సరస్వతి నది అంత్య పుష్కరాలను గురువారం రాష్ట్ర ప్రభుత్వం వైభవంగా ప్రారంభించింది. పుష్కరాల తొలి రోజు ఉదయం 5.43 గంటలకు పవిత్ర సంగంలో తొలి పుష్కర స్నానం కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి ఆచరించారు. ఈ పుణ్యస్నానాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వాములతో పాటు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దంపతులు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ధార్మిక సలహా దారు శ్రీ గోవింద హరి తదితరులు పుణ్య స్నానాలు ఆచరించారు. అలాగే భూపాలపల్లి, రంగారెడ్డి నియోజకవర్గాల శాసనసభ్యులు గండ్ర సత్యనా రాయణ రావు, మల్ రెడ్డి రంగారెడ్డి పుష్కర స్నానంలో పాల్గొన్నారు. పుష్కరాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. భద్రత, పారిశుధ్యం, తాగునీరు, వైద్య సేవలు, రవాణా వంటి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ పుణ్యకాలంలో భక్తులు సౌకర్యవంతంగా, సురక్షితంగా పుష్కర స్నానాలు నిర్వహించుకునేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

### వార్తకు స్పందన..

### కేంద్రీయ విద్యాలయ

# ఏర్పాటుకు స్థల పరిశీలన

**చల్‌గల్ ను సందర్శించిన డైరెక్టర్ జనరల్ వాలాంతరి అనిత, కలెక్టర్ సత్యప్రసాద్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్రీయ విద్యాలయం జాడేది, స్థల కేటాయింపులో వివాదం అనే కథనంతో వార్త తెలుగు జాతీయ దినపత్రిక జిల్లా ఎడిషన్లో ఈనెల 21 గురువారం ప్రచురితం అయింది. దీంతో హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ అనిత జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లాలోని చల్ గల్ గ్రామ సమీపంలో ఉన్న వాలాంతరి నీ సందర్శించారు. ఇందులోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు, కేంద్రీయ విద్యాలయము ఏర్పాటు చేయాలని స్థల పరిశీలన చేసి త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.





# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

సుల్తానాబాద్ సిఐ రంజిత్ రావు



**ఓదెల, ప్రభాతవార్త:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, రామగుండం కమిషనరేట్ పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామంలోని తారకరామ కాలనీలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు, పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్/ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు కాలనీలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.సరైన పత్రాలు లేని,నంబర్ ప్లేట్ లేని 90 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు విధించారు.ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని తెలిపారు.నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు.వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు,ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వెంట ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని హెచ్చరించారు. నంబర్ ప్లేట్ లేకుండా లేదా నంబర్ ప్లేట్‌పై ఉన్న అక్షరాలను తొలగించడం నేరమని తెలిపారు ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని,మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు కాలనీలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వారి వివరాలు తెలుసుకొని వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం కూడా నేరమని తెలిపారు యువత గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాన్నారు. చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని ఈ గ్రామంలో ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాల వంటి వాటిని విక్రయిస్తే, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు వేసవి నేపథ్యంలో విహార యాత్రలకు, ఊర్లకు వెళ్లే వారు ఇంట్లో విలువైన వస్తువులు, బంగారం, నగలు, డబ్బులను బ్యాంకు లాకర్ల లో భద్రపర్చుకోవాలన్నారు. మొబైల్ ఫోన్‌లకు వచ్చే ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే రౌడీషీట్లు ఓపెన్ చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తాం. ప్రజలు శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలి దొంగతనాల నివారణ కోసం ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్, ఏఎస్ఐ రత్నాకర్, పోలీస్ కానిస్టేబుళ్లు రాము, రాజేందర్, శంకర్, నరేష్, రజిత, సుష్మిత పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కనీస వేతనాల పెంపు

**-1.11 కోట్ల కార్మికులకు ఊరట**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పరిశ్రమలు, సంస్థలు, సేవారంగాల్లో పనిచేస్తున్న సుమారు 1.11 కోట్ల మంది కార్మికులకు కనీస వేతనాలను పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కార్మిక లోకానికి భారీ ఊరటనిచ్చింది. జూన్ 1 నుంచి అమల్లోకి రానున్న ఈ కొత్త వేతన విధానంపై ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ వికాస్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. దాదాపు 12 ఏళ్ల తర్వాత కనీస వేతనాల్లో సమగ్ర సవరణ జరగడం కార్మికులకు మేలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డా. బి. జనక్ ప్రసాద్ నిరంతర కృషి ఫలితంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో డా. జనక్ ప్రసాద్ కీలక పాత్ర



పోషించారని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటై వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకుందని చెప్పారు.కొత్త విధానం ప్రకారం రాష్ట్రాన్ని మూడు జోన్లుగా, కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించారు. జోన్1లో అన్‌స్కిల్డ్ కార్మికుల కనీస వేతనం రూ.12,750 నుంచి రూ.16 వేలకు, సెమీ స్కిల్డ్ వేతనం రూ.17 వేలకు, స్కిల్డ్ వేతనం రూ.18,500కు, హైలీ స్కిల్డ్ వేతనం రూ.20 వేలకు పెంచారు.ప్రభుత్వ నిర్ణయంతో కోటి 11 లక్షల మందికి పైగా కార్మికులకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుతుందని వికాస్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్ వెంకటస్వామి, డా. బి. జనక్ ప్రసాద్‌కు కార్మిక లోకం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## చోరీలకు పాల్పడుతున్న ఇద్దరి నిందితుల అరెస్ట్

వీణవంక, ప్రభాత వార్త:

జమ్మికుంట మండల కేంద్రంలో నీ కృష్ణ కాలనీ చెందిన వడ్డెర కులస్థుడైన చల్ల శ్రీకాంత్,హసన్పర్తి మండలములోని బీమారం గ్రామానికి చెందిన మిరియాల భాస్కర్,గాదె సాయిచందులతో కలిసి వీణవంక, జమ్మికుంట,హుజురాబాద్ పరిసర ప్రాంతాలలో వరుస చోరీలకు పాల్పడుతూ న్న ఇద్దరి నిందితుల్ని అదుపులోకి తీసుకొని చోరీ సొమ్ము ,మొబైల్, ఫోన్లను స్వాధీన పరచుకొని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.వివరాల ప్రకారం శ్రీకాంత్ ఇంటర్ వరకు చదివి మేస్త్రి పని చేసుకొంటూ జీవనం సాగించేవాడు,ఆ డబ్బులు అవసరాలు, జల్సాలకు సరిపోక తనకు పరిచయమున్న భీమారం గ్రామాలకు చెందిన వారితో చోరీలకు పాల్పడుతూ,తెచ్చిన సొమ్మును సాయిచందు,భాస్కర్ ఆధార్ కార్డు ల పేరుతో ముత్తూట్ తదితర సంస్థల్లో కుదువ పెట్టి డబ్బులు తీసుకొని జల్సాలకు పాల్పడేవారని ఎస్సై తెలిపారు.ఇదిలా ఉండగా శ్రీకాంత్,భాస్కర్ లు ఒంటరిగా ఉన్న ఇల్లు,వృద్ధుల ఉన్న ఇళ్ళను మోటార్ బైక్ ల పై తిరుగుతూ రెక్కీ నిర్వహించి ,రాత్రి వేళల్లో చోరీలకు పాల్పడే వారన్నారు.చోరీలతో వచ్చిన డబ్బును ముగ్గురి పంచుకొనేవారన్నారు. ఈ కేసు ను ఛేదించిన బాగ స్వాము లైనా హెడ్ కానిస్టేబుల్ మోహన్ ,పోలీస్ లు రఘుపతి,కోమల్,శ్రీధర్ ల ను ఎస్సై ఆవుల తిరుపతి అభినందించారు.



## రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొని ఒకరు మృతి

చొప్పదండి,ప్రభాతవార్త:



కరీంనగర్ నుండి రాయపట్నం వెళ్ళే రాష్ట్ర రహదారి పై చొప్పదండి నియోజకవర్గ కేంద్రం లోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద టి ఎస్ 02యు డి7080 నెంబర్ గల మంచిర్యాల నుంచి కరీంనగర్ వస్తున్న ఆర్ టి సి హైర్ బస్సు ఎదురుగా వస్తున్న టీఎస్ 02ఇ ఎన్ 5884 నెంబర్ గల బైక్ కరీంనగర్ నుండి వెల్గటూర్ మండలం కిషన్రావుపేట కు వెళుతున్నటువంటి బైక్ ను డీ కొట్టడంతో సప్ప తిరుపతి అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు చొప్పదండి ఎస్ఐ నరేష్ రెడ్డి తెలిపారు. మృతుడి వివరాల్లోకి వెళితే సప్ప తిరుపతి కిషన్ రావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి అని తెలిసిందన్నారు. ఆర్‌టిసి బస్సును, డ్రైవర్‌ని పోలీస్ స్టేషన్ కు తరలించామని ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు. మృత దేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని ఎస్ ఐ తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చాక వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపు తామని ఎస్ ఐ నరేష్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో చోరీ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ కి పాల్పడినట్లు గురువారం వీణ వంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.వివరాల ప్రకారం పాఠశాల లో గుర్తు తెలియని వ్యక్తులు ఏడు బ్యాటరీలు ,ఒక ఇన్వోవేటర్ చోరికి గురైనట్లు ప్రధానోపాధ్యాయుడు సంపత్ కుమార్ ఆచార్య ఫిర్యాదు మేరకు ఎస్సై ఆవుల తిరుపతి సంఘటన స్థలాన్నీ పరిశీలించి,పంచనామ నిర్వహించి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు



## నేరాలు-దారుణాలు

## భయం.. భయం

కుక్కల దాడిలో ఇద్దరికీ తీవ్ర గాయాలు

మామిడిపల్లిలో ఇప్పటికే రెబెస్ తో చిన్నారి మృతి

భయాందోళనలో గ్రామస్తులు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





కుక్కల భయంతో స్థానికులు బిక్కు బిక్కుమంటు గడుపుతున్నారు. ఇప్పటికే ఒక చిన్నారి రేబిస్ వ్యాధి కబళించగా, మరో ఇద్దరు చిన్నారులను కుక్కలు దాడి చేసి గాయపరిచిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింతం రాజేష్(10), చింతం అజయ్(06) అనే చిన్నారులపై కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ఇంటిముందు ఆడుకుంటున్న ఈ చిన్నారులపై ఒక్కసారిగా వీధి కుక్కలు దాడి చేయడంతో కాళ్లకు, చేతులకు గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారం రోజుల క్రితం లోకుర్తి నిశాంత్ ను కుక్కలు దాడి చేయడంతో హైదరాబాదులో లక్షలు ఖర్చు చేసి వైద్యం అందించినప్పటికీ రేబిస్తో మృతిచెందగా, ఆ ఘటన మరువక ముందే మరో ఇద్దరు చిన్నారులపై కుక్కలు దాడి చేయడంతో ప్రజలు భయం గుప్పిట్లో బతుకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు స్పందించి గ్రామంలో వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని కోరుతున్నారు.

## చికిత్స పొందుతూ కమ్మరిపేట యువకుడి మృతి

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన యువకుడు శ్రీ వన్నెల అజిత్ గౌడ్ (26) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, ఈ నెల 19వ తేదీ రాత్రి దేశాయిపేట సమీపంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా అజిత్ గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 20వ తేది సాయంత్రం అజిత్ గౌడ్ మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈప్రమాదంపై సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎ. కోటేశ్వర రాజు, తన సిబ్బందితో కలిసి ఘటనపై వివరాలు సేకరించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం, కేసు నమోదు చేసి అవసరమైన తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. మృతి చెందిన అజిత్ గౌడ్ జనసేన పార్టీలో ఎంతో చురుకైన పాత్ర పోషించేవాడు. 26 ఏళ్ల వయసులోనే ఉత్సాహవంతుడైన యువకుడు రోడ్డు ప్రమాదానికి బలి కావడంతో కమ్మరిపేట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. అజిత్ గౌడ్ అకాల మృతి పట్ల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబానికి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.




# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**రైతులకు ఇబ్బంది కలుగకుండా**

**తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

కథలాపూర్, ప్రభాతవార్త :

జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ గురువారం కథలాపూర్ మండలంలోని కలికోట, అంబారి పేట, తాండ్రియాల, గంభీర్ పూర్ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే



ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీసీఓ మనోజ్ కుమార్, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్, మదర్స్ కమిటీ సభ్యులతో సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



బడి బాట కార్యక్రమంలో భాగంగా రాబోయే విద్యా సంవత్సరానికి సంబంధించిన నూతన అడ్మిషన్లపై అవగాహన కల్పిస్తూ పాఠశాలలో అంగన్వాడీ టీచర్లు, మదర్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు సునావత్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం, బ్రేక్ ఫాస్ట్, డిజిటల్ తరగతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని కోరారు. పట్టణంలోని ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరేలా అంగన్వాడీ టీచర్లు, మదర్ కమిటీ సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ యస్ .హిమగిరి, అన్నం లక్ష్మి, కె.ప్రసన్న లక్ష్మి, యన్. మంజుల, ఆర్.రాజమణి, టి స్వప్న, యం.పద్మ, డి.సునీత, ఆర్.రాజా కరుణ, మదర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ళ వయసులో భారత యువ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ బహుశా ప్రపంచంలోనే అతి పిన్నవయస్కులైన ప్రభుత్వాధినేతల్లో ఆయన ఒకరని ఆయన తల్లి ఇందిరాగాంధీ 1966లో మొదటిసారి ప్రధానమంత్రి అయినప్పుడు ఆమె రాజీవ్ గాంధీ కంటే 8 ఏళ్ళు (48) పెద్ద ప్రఖ్యాతివహించిన ఆయన తాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్వేచ్ఛా భారతానికి తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేనాటికి వయసు 58 సంవత్సరాలు దేశంలో తరం మార్పుకు సంకేతంగా రాజీవ్‌గాంధీ దేశ చరిత్రలోనే అతిపెద్ద మెజార్టీ సాధించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు సంగ లింగం, విజయ్, నజ్జు, నవీన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద చారి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ లక్ష్మీనరసింహారావు

భీమారం, ప్రభాతవార్త :

భీమారం మండలంలోని కమ్మరిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త వన్నెల దశ గౌడ్ కుమారుడు వన్నెల అజిత్ గౌడ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా అజిత్ గౌడ్ అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చల్మెడ వెంట కమ్మరిపేట సర్పంచ్ అజిత్ రావు, సీనియర్ నాయకులు ఆదిరెడ్డి, ప్రభాకర్, అర్జున్, భూమయ్య, చిన్నరాజం, రంజిత్ రాజాబోస్, వెంకటేశ్, రాకేష్, హరీష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ కోరుట్ల మండల శాఖ ఆధ్వర్యంలో కోరుట్ల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. కోరుట్ల మండలంలోని అన్ని వరి కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు జాప్యం జరుగుతుందని, తప్ప తాలు తరుగు పేరుతో వడ్ల తరుగు జరుగుతుందన్నారు. కొన్ని గ్రామాల్లో కొనుగోలు కొన్న వడ్లకి రైతులు పంపడానికి లారీల కొరత, గన్నె సంచుల కొరత తీవ్రంగా ఉందని, ఈ సమస్యలు మండలంలోని ప్రతి గ్రామంలో జరుగుతుందని తహసీల్దార్ వినతి పత్రం అందజేశామన్నారు. వారం రోజులలో అన్ని గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలలో వెంటనే కొనే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుగుల తుకారాం గౌడ్, మండల అధ్యక్షుడు పంచిరి విజయ్ కుమార్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లేటి రాజు, జిల్లా సీనియర్ నాయకులు అంబల్ల సుదర్శన్ బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి రాజు, సీనియర్ నాయకులు సంకు నరేందర్, ప్రశాంత్ ,దివాకర ప్రసాద్, చొప్పరి గంగాధర్, కర్నాల మహేష్, సంజీవ్, ఓం ప్రకాష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శోకసంద్రంలో కుటుంబాన్ని పరామర్శించిన వేములవాడ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ

మేడిపల్లి, ప్రభాతవార్త:

మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వడ్లగడ్డ శేఖర్-భార్గవి దంపతుల కుమారుడు శర్వానంద్ శివ గంగమ్మ తల్లి కోనేరులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై గురువారం బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి, చిన్నారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భగవంతుడు కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. చల్మెడ వెంట సర్పంచులు మకిలి దాసు, గంగారెడ్డి, అజిత్ రావు, సీనియర్ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, ఆదిరెడ్డి, లక్ష్మీరాజం, అర్జున్, రాజబోస్, గంగాధర్, వెంకటేష్, హరీష్, రాకేష్, శివతో పాటు కొండాపూర్ గ్రామ నాయకులు చెరుకూరి శ్రీనివాస్, మునుగురి నాగరాజు, ముక్కెర ముత్తు, తుమేనాపెల్లి సతీష్, హనుమండ్ల వెంకటరమణ, బేక్కం శంకర్, పెండం కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



## చోరీకి పాల్పడ్డ దొంగ అరెస్ట్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండలంలోని మాదాపూర్ గ్రామంలో చోరీకి పల్పన వ్యక్తి అరెస్టు చేసినట్లు కోరుట్ల సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. కోరుట్ల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు తెలుపుతూ ఈ నెల 17న తమ్మిశెట్టి శ్రీను తన కుటుంబ సభ్యులతో యుక్తంగా తన స్వగ్రామమైన ప్రకాశం జిల్లా కు పెళ్ళికి వెళ్లి తిరిగి 17వ తారీకు రోజున ఇంటికి వచ్చి చూసుకోగా తాను ఉంటున్న ఇంటి తాళం పగలగొట్టి బీరువాలో దాచిపెట్టుకున్న 4 లక్షలు, రూ.20 వేల సెల్ ఫోన్ ని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగిలించుకుని పోయారు. ఈ దొంగతనంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. అట్టి కేసును దర్యాప్తు స్వీకరించిన సిఐ కే. లక్ష్మీనారాయణ ఒక బృందాన్ని ఎస్సై కోరుట్ల ఎం . చిరంజీవి, ఇద్దరు కానిస్టేబుల్ తో ఏర్పాటు చేసి దాదాపు 48 గంటలు నిర్విరామంగా శ్రమించి నాగర్ కర్నూల్ వ్యక్తిగా గుర్తించి నిందితుని పట్టుకోవడం జరిగింది. నిందితుడు గతంలో ఫిర్యాదు తమ్మిశెట్టి శ్రీను దగ్గర పనిచేసినటువంటి వ్యక్తిగా గుర్తించగా, నిందితుడు తన స్నేహితుడు వారం రోజుల క్రితం బైక్ కొన్నాడని తాను కూడా ఎలాగైనా బైక్ కొనాలని ఉద్దేశించుకుని జల్సాల కోసం బైకు కోసం ఈ దొంగతనం చేసినట్లుగా గుర్తించారు. నిందితుని పట్టుకొని గురువారం దగ్గర నుంచి దొంగిలించిన డబ్బులతో కొన్న రూ. 1 లక్ష 65వేల విలువైన బైక్, రూ.1లక్ష 80 వేల నగదు, ఒక సెల్ ఫోను స్వాధీనపరచుకొని నిందితుడిని జైలు కి పంపించామన్నారు. ఈ కేసులో చాక చక్యం గా పని చేసిన పురుషోత్తం, గట్టు శ్రీను లను డీఎస్పీ రాములు క్యాష్ రివార్డ్ తో అభినందించి, కేసును చేదించడంలో కష్టపడినా సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐ చిరంజీవి ని అభినందించారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

## బిజెపి మండల అధ్యక్షులు రాజపాల్ రెడ్డి.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మెట్పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తాహసిల్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందచేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు కొమ్ముల రాజుపాల్ రెడ్డి మాట్లాడుతూ..మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోకి ధాన్యం వచ్చి దాదాపు నెల రోజులకు ఎక్కువగా ఐతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం,అసమర్థత వలన కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరగడంలేదని అన్నారు. అలాగే ఇప్పటివరకు కేవలం 15 నుంచి 20 శాతం వరకే కొనుగోలు జరిగాయని, 40 కిలోల బస్తాకు 43 కిలోలు తూకం వేసి రైతులకు ఒక బస్తాకు మూడు కిలోలు అంటే దాదాపు ఒక క్వింటాలకు 8 నుంచి 10 కిలోల వరకు అదనంగా రైతుల కష్టాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారని,ఈ ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే యుద్ధ ప్రాతిపదికన కొనుగోల్లను వేగవంతం చేసి ఎటువంటి కోతలు లేకుండా కొనుగోలు జరపాలని, గన్ని బ్యాగులను లారీలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు జంగిటి శ్రీధర్, మేడిచెల్మల రవి, మండల ఉపాధ్యక్షులు నలిమెల నరసింహారెడ్డి,ఎలేటి శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు చిలివేరి మల్లేష్ యాదవ్,కిసాన్ మోర్చా నాయకులు కాటిపల్లి సురేష్ రెడ్డి,కుంట సాయి రెడ్డి,మొండి భూమేష్, హనుమాండ్లు గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యను కొనసాగించటానికి మెట్‌పల్లి డిగ్రీ కళాశాలలోనే చేరండి

## ప్రిన్సిపాల్ వెంకయ్య.



**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ తో పాటు తత్సమాన అర్హత గల విద్యార్థులు తమ విద్యను నిరాటంకంగా కొనసాగించటానికి మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పిలుపునిచ్చారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గురువారం రోజున "దోస్త్" అడ్మిషన్ల కోసం ప్రిన్సిపాల్ అధ్వర్యంలో ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇంటర్మీడియట్, వొకేషనల్ కోర్సులు,ఓపెన్ ఇంటర్ తో పాటు మధ్యలో విద్యను ఆపేసిన (డ్రాప్అవుట్) విద్యార్థులందరూ విధిగా తమ విద్యను కొనసాగించటానికి మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరాలని హితవు పలికారు. కళాశాలలో బీ. ఏ ; బీ.కాం (కంప్యూటర్స్) కోర్సులు ఉన్నాయని, ఉన్నత విద్యను అభ్యసించడానికి ఈ కోర్సులు ఎంతో దోహద పడతాయన్నారు. సివిల్ సర్వీస్ లతో పాటు గ్రూప్ వన్, గ్రూప్ టూ, గ్రూప్ త్రీ, గ్రూప్ ఫోర్ తదితర ఉద్యోగాల కోసం డిగ్రీ ఉత్తీర్ణత అవసరమని స్పష్టం చేశారు. పిల్లలున్న తల్లులు మాత్రం మా కళాశాలలో అడ్మిషన్ లు తీసుకొని, ఉత్తీర్ణులవుతున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య సగర్వంగా ప్రకటించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ తొంటి దేవన్న మాట్లాడుతూ, కళాశాలలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థుల సంక్షేమమే ప్రథమ కర్తవ్యమని అన్నారు. కళాశాల అకాడమీ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్ మాట్లాడుతూ, కళాశాల వెంకటరావుపేటలో ఉందని, విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉందని గుర్తు చేశారు. మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ లో కామర్స్ హెచ్.ఓ.డి. ఏ.మనోజ్ కుమార్, కామర్స్ లెక్చరర్ అంజయ్యలు అడ్మిషన్ ల కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం గ్రామ పంచాయతీ ఈఓ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ ధరలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ ధర్నా



**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:**

మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్ అధ్యక్షతన పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పెట్రోల్ ధరల పెంపుతో అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి రైసుద్దీన్ మాట్లాడుతూ పెట్రోల్ ధరల పెంపు ప్రభావం అన్ని రంగాలపై పడుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పేద, మధ్యతరగతి కుటుంబాలపై భారం పడకుండా ఆయిల్ బాండ్ల ద్వారా ప్రభుత్వ భాగస్వామ్య ఆయిల్ కంపెనీలకు సహాయం అందించడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగినా ప్రజలపై ప్రభావం తక్కువగా ఉండేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన పెట్రోల్ ధరలను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైలారపు రాంబాబు కౌన్సిలర్ బత్తుల నరేష్, కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యమ రాజయ్య, , పుల్లూరి వెంకటేష్, సురేష్, ధ్యావనపల్లి రాజారామ్, మన్నే గంగాధర్, యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, రాజగౌడ్, గుండు గోపాల్, పిప్పిర రాజేష్, రాజారెడ్డి, నాగభూషణం, రాజగోపాల్, ముఖీం, జాకీర్, నజీమ్, పసిబెగ్, సాము, వసీం, ముజ్జు, కాసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఘన నివాళులు

## పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, జువ్వాడి కృష్ణారావు

**మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:** మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అలాగే బస్ డిపో వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గురువారం జువాడి నరసింహారావు నివాసంలో ఘన నివాళులర్పించారు.అలాగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, పట్టణ అధ్యక్షుడు ఎండి రైసోద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు బస్ డిపో వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువాడి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. యువతకు సాంకేతికతను చేరువ చేయడంలో, దేశ ఆధునీకరణలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైలారపు రాంబాబు, కౌన్సిలర్ బత్తుల నరేష్, కోఆప్షన్ సభ్యుడు మాధవరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యమ రాజయ్య, పుల్లూరి వెంకటేష్, సురేష్, దేవనపల్లి రాజారామ్, మన్నే గంగాధర్, యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, రాజగౌడ్, గుండు గోపాల్, పిప్పిర రాజేష్, రాజారెడ్డి, నాగభూషణం, రాజగోపాల్, ముఖీం, జాకీర్, నజీమ్, పసిభగ్, సాము, వసీం, ముజ్జు, కాసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :**



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పట్టణంలోని బస్సు డిపో వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి గురువారం మాజీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా కొమిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ.... దేశ యువతకు సాంకేతికతను పరిచయం చేయడంలో, కంప్యూటర్ విప్లవం.. టెలికమ్యూనికేషన్ రంగ అభివృద్ధిలో రాజీవ్ గాంధీ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. సమాచార సాంకేతిక రంగానికి బలమైన పునాదులు వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని కొనియాడారు. అలాగే దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ పొట్ట ప్రేమ్, బండ లింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోలి బాలయ్య, రైతు నాయకులు పూడుకారపు ఈశ్వర్ రెడ్డి, పూడికారం గంగారెడ్డి, బాజిరెడ్డి మోహన్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది వంగ వేణు తదితరులు పాల్గొన్నారు.

# అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దాపూర్ తెలంగాణ గురుకుల పాఠశాల,జూనియర్ కళాశాల (బాలుర) క్యాంప్ లో అతిథి ఉపాధ్యాయులుగా పని చేయుటకు అర్హులైన,ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ వి.మాధవి లత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉపాధ్యాయ ఖాళీలు కింది విధంగా ఉన్నాయి..సంస్కృతం 1,గణితం 1,కెమిస్ట్రీ 1,బొటనీ 1,జూలోజి 1,పిజిటి తెలుగు 2,పిజిటి గణితం 2,పిజిటి బైలోజికల్ సైన్స్ 1,పిజిటి సోషల్ 1,టిజిటి గణితం 1,టిజిటి సోషల్ 1,పోస్టులు ఖాళీగా ఉన్నాయని, టెట్, పిజి, బిఈడీ అర్హత గల వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎల్ రమణ కార్యాలయంలో సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల నియోజకవర్గం లోని వివిధ కారణాలతోని ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కొరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ కి అర్జీ చేసుకోగా ఎమ్మెల్సీ ఎల్ రమణ సీఎం సహాయ నిధిని నుండి మంజూరు చేయించి అందజేశారు..జగిత్యాల పట్టణంలోని పోచమ్మ వాడకు చెందిన పుల్ల రాజం కి పోతారం గ్రామానికి చెందిన బద్ది రవి కి సాధిరం రాజవ్వ రాజనర్సు కి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన సుమారు రూ.50,000/ వేల చెక్కులను ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆదేశాల మేరకు జగిత్యాల ఎమ్మెల్సీ కార్యాలయంలో పంపిణీ చేసిన జగిత్యాల వెలమ సంఘం అధ్యక్షులు మరియు పాక్స్ చైర్మన్ అయిల్నేని సాగర్ రావు,పట్టణ కౌన్సిలర్లు కోరుకంటి రాము,తోట హరీష్,సర్పంచ్ గోలి గంగారెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, ఏఎంసి మాజీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, వనమాల నిరంజన్,ఎడమల మల్లారెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు చేయాలి

.తంగళ్లపల్లి,ప్రభాతవార్త.

ఉపాధి హామీ పనులు చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని ఊర చెరువులో జల సంచాయ్ జన్ భాగిదారి కింద ఉపాధి హామీ పనులు కొనసాగుతుండగా గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం మేరకు కూలీలకు ఉపాధి హామీ కింద ఉపాధి హామీ కల్పించాలని సూచించారు.ప్రతి రోజూ 150 మంది పనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పని చేసే చోట నీడ సదుపాయం, తాగు నీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని సూచించారు. నిరక్షరాస్య కూలీలు ఉల్లాస్ కింద చదువు నేర్చుకోవాలని పేర్కొన్నారు. రానున్న ఖరీఫ్ సీజన్లో రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. కొనుగోలు కేంద్రంలో తనిఖీతంగళ్లపల్లి మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. ఇప్పటి దాకా ధాన్యం ఎంత వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? ఎంత ఏ రైస్ మిల్లుకు తరలించారో




ఆరా తీశారు. కొనుగోలు చేసిన ధాన్యం వెంట వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించాలని, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు వాహనాలు సమకూర్చాలని సూచించారు.పరిశీలనలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ,డీసీఎస్ఓ బుచ్చిబాబు,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,సహకార అధికారి రామకృష్ణ,సర్పంచ్ లక్ష్మీరాజం,ఎంపీడీఓ రమేష్, ఇంచార్జి తహసీల్దార్ మురళి,ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆరుగాలం కష్టం అగ్నిపాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని అనంతారం గ్రామంలో గురువారం జరిగిన అగ్నిప్రమాదంలో పలువురు రైతులకు తీవ్ర నష్టం జరిగింది.గ్రామానికి చెందిన కైరి పర్శరాం వేసిన కోత దశలో ఉన్న ఒక ఎకరం వరి పంట మంటల్లో పూర్తిగా దగ్ధమైంది.వేగంగా వ్యాపించిన మంటను ఆర్పే ప్రయత్నం చేసిన రైతులకు సాధ్యం కాలేదు.పక్కన ఉన్న బోరు మోటార్ లు ,విద్యుత్ వైర్లు కూడా అగ్ని ప్రమాదములో కాలి బూడిద అయ్యాయి.దారవేణి దేవయ్యకు చెందిన వరి గడ్డి పూర్తిగా కాలిపోగా,దారవేణి ఎల్లయ్యకు చెందిన రెండు వరి కుప్పలు మంటల్లో దగ్ధమయ్యాయి.అలాగే దారవేణి శ్రీనుకు చెందిన బోరు స్టాటర్,వోల్లాల మల్లయ్యకు చెందిన బోరు పైపులు కూడా కాలిపోయినట్లు రైతులు పేర్కొన్నారు.ప్రభుత్వం స్పందించి నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులను ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ రజిత వెంకటేశం కోరారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన లింగంపెల్లి బాలయ్య ఇటీవల మరణించగా స్థానిక సర్పంచ్ మామిడి రాజు కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించారు.తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల నగదు అందించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చేరాల వంశీ,శ్రీకాంత్ గౌడ్, రజక సంఘం అధ్యక్షులు రవీందర్,రాజు,మహేష్ ఉన్నారు.

## నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ బైతి దుర్గమ్మ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

తెర్లుమద్ది గ్రామ 5వ వార్డులో నెలకొన్న నీటి సమస్యకు గ్రామసర్పంచ్ బైతి దుర్గమ్మ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ సింగిల్ ఫేస్ బోర్ మోటర్ కొనుగోలు చేసి బిగించి 5వ వార్డ్ లో ఉన్న సమస్యను గురువారం పరిష్కరించారు.ఈ మోటర్ ను ఏర్పాటు చేయడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో వార్డు సభ్యులు బద్ద రాములు,చి ర్రం రమేష్,కొమ్మేట రాజు,కొమ్మెట రాజాలింగయ్య,కొండము విష్ణు,జంపేల్లి తిరుపతి,మామిండ్లా కనుకవ్వ,శ్రీనివాస్,గొక దివ్యస్వామి,గ్రామ కార్యదర్శి సౌజన్య,శంకర్, బాల కిషన్,తదితరులు పాల్గొన్నారు.



## హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ అందజేత

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో మరణించిన హోమ్ గార్డ్ దేవయ్య కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్ జిల్లా ఎస్పీ మహేష్ బిగితే చేతుల కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసిన హోమ్ గార్డ్ దేవయ్య మరణం పోలీస్ శాఖకు తీరని లోటని , దేవయ్య కుటుంబ సభ్యులకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.పోలీస్ సిబ్బంది,హోమ్ గార్డులు తమ విధులను నిర్వర్తించే సమయంలో భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. యాక్సిస్ బ్యాంక్ లో సాలరీ అకౌంట్ ఉన్నందున యాక్సిడెంటల్ డెత్ కింద మంజూరు కాబడిన 30 లక్షల ఇన్సూరెన్స్ చెక్ యాక్సిస్ బ్యాంక్ అందజేసింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ లో నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఆర్.ఐ రమేష్, యాక్సిస్ బ్యాంక్ యాజమాన్యం, దేవయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శిక్షణ వినియోగించుకొని.. ఆర్థికంగా ఎదగాలి

ఆర్ సెటీ శిక్షణ కోర్సులతో యువతకు మేలుజిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: ఉచిత శిక్షణను యువతీ యువకులు వినియోగించుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, బ్యాంకుల సహకారంతో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ శిక్షణా కేంద్రం జిల్లా కలెక్టర్ గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మగ్గం వర్క్ కింద శిక్షణ పొంది పలువురు అభ్యర్థులు సిద్ధం చేసిన వస్త్రాలను పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలు శిక్షణ పొందుతున్నారో ఆరా తీశారు. మగ్గం వర్క్ తర్ఫీదు పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ వరకు నిర్వహించనున్న యువజన క్రీడా వారోత్సవాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో ఉమ్మడి జిల్లా కేంద్రంలోనే ఆర్ సెటీ కేంద్రాలు ఉండేవని, ఇప్పుడు మన జిల్లాలో కూడా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. జిల్లాలోని యువతీ యువకులు ఇక్కడ అందించే ఉచిత వసతి, భోజనం, శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. శిక్షణలో భాగంగా అందించే ప్రతి మెలకువను ఎంతో శ్రద్ధ, ఆసక్తితో నేర్చుకొని.. స్వయం ఉపాధిలో ఆ అంశాలు వినియోగించాలని సూచించారు. ఏడాది అంతా శిక్షణ అందించాలని నిర్వాహకులకు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, యూబీఐ డీజీఎం నటరాజ్, ఏజీఎం శ్రీనివాసరావు, ఎల్ డీ ఎం మల్లికార్జున రావు, శిక్షణ కేంద్రం బాధ్యులు, బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు




## రైతులకు జరుగుతున్న నష్టాన్ని అరికట్టాలని వినతి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు జరుగుతున్న నష్టాన్ని అరికట్టాలని బీజేపీ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయములో ఆర్ ఐ శశికుమార్ కు వినతిపత్రం అందించారు.కేంద్రాల నిర్వాహకులు,మిల్లు యజమానులు కలిసి రైతును నిలువునా ముంచుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు కండ్లు తెరచి రైతులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అనిల్ కుమార్,ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు,పండుగ లక్ష్మణ్,దూది సుదీర్,మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్, కార్యదర్శిలు లంకోజు చంద్రం,కోశాధికారి పిల్లి గోపాల్,పొన్నం రాజశేఖర్,రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం నాయకులు మారవేణి రాజు,ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహానికి మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజలతోనే ఉంటూ ప్రజల కోసం ప్రాణాలు విడిచిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.జాతి నిర్మాణంలో యవతకు ప్రాధాన్యత కల్పించాలన్న ఉద్దేశంతో ఓటు కనిష్ట వయోపరిమితిని 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని అన్నారు.స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు కృషి చేసిన మహిళా పక్షపాతి రాజీవ్ గాందీ అని అన్నారు.దేశంలో సమాచార,ఎలక్ట్రానిక్ విప్లవానికి రాజీవ్ ఆద్యుడని,ప్రపంచంలో పేరుగాంచిన ఐటీ రంగ సంస్థలకు మన దేశస్థులు సీఈవోలుగా నేడు కొనసాగడానికి రాజీవ్ గాంధీ దేశంలో వేసిన ఐటీ పునాదులే దోహదపడ్డాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బడిఈడు పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించండీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

మండల కేంద్రములో మండల విద్యాదికారీ నిమ్మ రాజిరెడ్డి ఆధ్వర్యములో అంగన్ వాడి టీచర్లతో గురువారం సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లల్ని అంగన్వాడి లో చేర్పించాలని,5 సంవత్సరాలు పైబడిన వారిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని,జూన్ తరువాత ఇంటి వద్ద,బయట ఎవరు కూడా వుండవద్దని సూచించారు.ఈ కార్యక్రమములో అంగన్ వాడి స్కూల్ ఉపాధ్యాయి నీలు,పద్మ,స్రవంతి,జయలక్ష్మి,అనురాధ,లత,ఏమ్మార్పీ సిబ్బంది పాల్గొన్నారు

# జనగణన - 2027పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి,జనగణన - 2027కు సంబంధించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ప్రచార , అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి, సూచించారు. గురువారం అన్ని జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి మాట్లాడారు.జగిత్యాల కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత పాల్గొన్నారు.దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో జనగణనకు అత్యంత కీలకమైన ప్రాధాన్యత ఉందని డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ భారతి హోళికేరి పేర్కొన్నారు. జనాభా, కుటుంబాల సామాజిక - ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉపాధి, నివాస వసతులు తదితర అంశాలపై ఖచ్చితమైన సమాచారం సేకరించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి అవకాశం కలుగుతుందని వివరించారు.జిల్లా కలెక్టర్లు అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ప్రజలకు జనగణన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, పోస్టర్ ప్రచారాలు, బ్యానర్లు, కరపత్రాల పంపిణీ, గ్రామ సభలు, పాఠశాలలు మరియు కళాశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో ప్రచార కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని తెలిపారు. ప్రజలు జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించి సరైన సమాచారాన్ని అందించాలని కోరారు.జనగణన ద్వారా సేకరించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, ఎటువంటి వ్యక్తిగత సమాచారం ఇతర అవసరాలకు ఉపయోగించబడదని అధికారులు స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా స్పందించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీపీవో మరియు జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మిక సంఘం భూమిలో మైనింగ్ ప్రయత్నాలు

**-అధికారులకు ఫిర్యాదు చేసిన బాధితులు**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలోని గీత కార్మిక సహకార సంఘానికి ప్రభుత్వం కేటాయించిన భూమిలో మైనింగ్ పనులు చేపట్టేందుకు కొందరు ప్రయత్నిస్తుండటంతో,సంఘ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.2009వ సంవత్సరంలో ప్రభుత్వం ఈ గ్రామానికి చెందిన గీత కార్మిక సంఘానికి సర్వే నంబర్ 479లో ఐదు ఎకరాల భూమిని కేటాయించి,దానికి సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు,ప్రొసీడింగ్ పత్రాలను కూడా అందజేసింది.ప్రస్తుతం ఆ భూమిలో సుమారు 300కు పైగా ఈత చెట్లు ఉండగా,వాటిపైనే సంఘంలోని 320 మంది సభ్యులు ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారు.అయితే,ఇటీవల కొంతమంది వ్యక్తులు ఈ భూమిలో మైనింగ్ పనులు చేపట్టేందుకు ప్రయత్నిస్తూ,కనీలను ఏర్పాటు చేయడంతో స్థానిక గీత కార్మికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.మైనింగ్ ప్రక్రియను అనుమతిస్తే ఈత చెట్లు పూర్తిగా నశించి, తమ జీవనాధారం దెబ్బతింటుందని, సుమారు 320 కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే తాము స్థానిక అధికారులకు ఫిర్యాదు చేసినా,మైనింగ్ ప్రయత్నాలు ఆపడం లేదని వారు వాపోతున్నారు.తమ జీవనోపాధిని కాపాడాలని, జగిత్యాల రూరల్ ఎమ్మార్వో హకీమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని ఆ భూమిలో మైనింగ్ పనులను అడ్డుకోవాలని గీత కార్మిక సంఘం సభ్యులు కోరుతున్నారు.

## అన్నదాతల కష్టాలు తీర్చాలి

**కొనుగోలు కేంద్రాల్లో అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ నిరసన**

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న తీవ్ర జాప్యం, మౌలిక వసతుల లేమిపై స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు.బీజేపీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును వారు తీవ్రంగా తప్పుబట్టారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని,దీనివల్ల రైతులు తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపు లేని నిర్ణయాలు,సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే నేడు రైతులు రోడ్డున పడే పరిస్థితి దాపురించిందని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు,గన్నీ బ్యాగులు,హమాలీలు మరియు రవాణా కోసం లారీలను వెంటనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తరుగు,తేమ,తాలు పేరుతో రైతులను దళారులు నిలువునా దోచుకుంటున్నారని, ఇటువంటి అవకతవకలకు పాల్పడుతున్న వారిపై,నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు గడుస్తున్నా కొనుగోలు చేయకపోవడం దురదృష్టకరమని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి గింజను యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు తక్షణమే న్యాయం చేయాలని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు,ఉపాధ్యక్షులు ఇట్యాల రాము, గాదాసు రాజేందర్,ఠాగూర్ పవన్ సింగ్,కొప్పు భాస్కర్,కార్యదర్శి మేడిపల్లి పుష్ప రెడ్డి, మహిళా మోర్చా సభ్యురాలు పిండేరు భానుప్రియ, మధురిమతో పాటు నారపాక అశోక్, కాసారాపు శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి పూదరి శ్రీనివాస్, దామోదర్,గోస్కుల గంగాధర్,తరాల మహేష్, సంఘ తిరుపతి,చేని శ్రీకాంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా విష్ణు పురాణ ప్రవచనాలు

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త**



కృష్ణా నగర్ లోని ఉమా శంకర్ గార్డెన్స్ లో విష్ణు పురాణ ప్రవచనాలు గురువారం నాటికి 4వ రోజుకు చేరుకున్నాయి. మంచిర్యాల వాస్తవ్యులు, ప్రముఖ వేద పండితులు ..బ్రహ్మశ్రీ బుర్రా భాస్కర శర్మ.. గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరుగుతోంది.సాయంత్రం భక్తులు సామూహిక శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం చేశారు. అనంతరం ఆచార్యులు గారు విష్ణు పురాణంలోని ..ఖీధ్రువచరిత్రఖీ.. వృత్తాంతాన్ని భక్తులకు కళ్ళకు కట్టినట్లు వివరించారు. మధ్యమధ్యలో ఆయన విసిరిన హాస్య చతురోక్తులు భక్తులను ఎంతగానో నవ్వించాయి.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి, ఊటూరి ఓంకార్, నవత దంపతులు, సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ నిర్వాహకులు అల్పాహారం, ప్రసాదాలు పంపిణీ చేశారు.

## మండల స్థాయి చెస్, బ్యాడ్మింటన్ పోటీలు

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి చెస్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొడిమ్యాల ఎస్సై సందీప్ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా క్రీడల్లో రాణించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు పొందాలని ఆకాంక్షి ంచారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సూపరింటెండెంట్ రేగుల వెంకటేశం మాట్లాడుతూ బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో గ్రామీణ విద్యార్థులు శిక్షణ పొందడం ఆనందదాయకమన్నారు. మండల స్థాయి పోటీలలో జక్కని గౌతమ్ కృష్ణ, కట్టెకోల హర్షిత్ ప్రథమ స్థానాల్లో నిలిచారు. విజేతలకు జగిత్యాల జిల్లా కేంద్రంలో బహుమతులు అందజేయనున్నట్లు కోచ్ రాజామల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి భగవాన్, పంచాయతీ కార్యదర్శి శేఖర్, ఫిజికల్ డైరెక్టర్ బీరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ.10 వేల విరాళం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నరసింహులపల్లె గ్రామంలో నిర్మాణంలో ఉన్న అంజనేయ స్వామి దేవాలయానికి సామాజికవేత్త తూడి లచ్చన్న రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని పెంపొందించేలా ఆలయ నిర్మాణానికి ప్రజలంతా సహకరించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో దేవాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని, యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బూత్కూరి ప్రవీణ్అర్చన మాట్లాడుతూ గ్రామంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తుడి లచ్చన్న సహకారం అందించడం ఆనందదాయకమన్నారు. ఆలయ నిర్మాణ పనులు ప్రజల సహకారంతో కొనసాగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, తూడి లచ్చన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు తుడి లచ్చన్న సహాయానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయాలి

**తహసీల్దార్‌కు బీజేపీ వినతి**

**బీర్ పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నెలకొన్న జాప్యాన్ని నివరించి, యుద్ధప్రాతిపదికన కొనుగోళ్లు చేపట్టాలని కోరుతూ బీజేపీ మండల ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్ ఆధ్వర్యంలో బీర్పూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ ఆరుగాలం చెమటోడ్చి, కంటికి రెప్పలా కాపాడుకుంటూ పంట పండించిన రైతన్న పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లోపం వల్ల కొనుగోలు కేంద్రాల చుట్టూ తిరగలేక రైతులు నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. కేంద్రాలకు ధాన్యం వచ్చి నెల రోజులు దాటుతున్నా కొనుగోలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. తక్షణమే గన్ని బ్యాగులు, లారీలను అందుబాటులోకి తెచ్చి ప్రతి గింజనూ కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తరుగు, తేమ పేరుతో రైతులను దోచుకుంటున్న దళారులు, అవకతవకలకు పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సామల గంగాధర్, రాఘవీర్ రెడ్డి, అల్లెపు రాజేందర్, మహేష్ రెడ్డి, చంద్రప్రకాష్, వెంకటరమణ మరియు రైతులు శంకర్, గంగాధర్, భూచన్న, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి గిఫ్ట్ డీడ్ రద్దు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :**వయోజనులైన పిల్లలు వృద్ధులైన తల్లిదండ్రులను ఆదరించకుంటే వారు ఇచ్చిన ఆస్తి గిఫ్ట్ డీడ్ ను రద్దు చేసే అధికారం తల్లి దండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం 2007 ప్రకారం అప్పిలేట్ ట్రిబ్యునల్ కు ఉంటుందని అట్టి గిఫ్ట్ డీడ్ రద్దుకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# కమలాపూర్‌లో కొనుగోళ్ల జాప్యంపై బీజేపీ ఆగ్రహం

## అన్నదాత కన్నీటికి కారణమెవరని నిలదీత

## మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత.

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలోని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర జాప్యం నెలకొందని, ఖితాలుఖి, ఖితరుగుఖి, ఖిబికేటగిరిఖి పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ తీవ్ర స్థాయిలో ఆరోపించింది. "ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోలేక అన్నదాత కన్నీరు పెడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదా?" అంటూ బీజేపీ నేతలు ప్రశ్నించారు. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో కొనుగోళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండలంలోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం, మొక్కజొన్న తీసుకువచ్చిన రైతులు నెల రోజులుగా పడిగాపులు కాస్తున్నారు. ఎండనకా వాననకా కుటుంబాలతో సహా కేంద్రాల వద్దే కాపలా కాస్తున్నా అధికారుల్లో చలనం లేదు. ప్రభుత్వ నిరక్ష్య వైఖరి, ప్రణాళికా లోపం కారణంగా కొనుగోళ్లు సకాలంలో పూర్తి కాకపోవడంతో రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. పండించిన పంట కళ్లముందే వృథా అవుతుంటే చూస్తూ ఉండలేక విసిగిపోయిన అన్నదాతలు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని బీజేపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా అత్యంత నాణ్యమైన ధాన్యాన్ని సైతం కావాలనే ఖిబికేటగిరిఖి కింద జమ చేస్తున్నారని, దీని వల్ల క్వింటాలుకు 20 రూపాయల వరకు తక్కువ ధర చెల్లిస్తూ రైతులకు చెందాల్సిన లక్షలాది రూపాయలను మిల్లర్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రైతు చెమటను దళారులు దోచుకుంటుంటే అధికారులు ప్రేక్షక పాత్ర వహించడం సిగ్గుచేటని మండిపడ్డారు. నాణ్యమైన ధాన్యానికి పూర్తి మద్దతు ధర దక్కేలా చూడాలని కోరారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల్లో వేసిన కాటా చిట్టి ప్రకారమే రైతులకు పూర్తి పేమెంట్ చెల్లించాలని, ఖితాలుఖి, ఖితరుగుఖి పేరుతో మిల్లర్లు అదనంగా కిలోలు తగ్గించుకునే దోపిడీని తక్షణమే నివారించాలని డిమాండ్ చేశారు. రైతు కష్టాన్ని దోచుకునే హక్కు ఎవరికీ లేదని, నిబంధనలు ఉల్లంఘించే మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఏ కొనుగోలు కేంద్రంలోనూ సరిపడా టార్పాలిన్లు లేవని, వర్ష సూచన ఉన్నందున ధాన్యం తడిసి రంగు మారితే ఆ నష్టానికి బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. రైతులకు తక్షణమే టార్పాలిన్లను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం తడిసిపోకుండా ఉండేందుకు అదనపు లారీలను ఏర్పాటు చేసి, రాబోయే రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యాన్ని పూర్తిగా మిల్లులకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. రైతు కన్నీరు దేశానికి మంచిది కాదని, రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించి మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి అన్నదాతకు న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. ఇట్టి విషయంపై మంగళవారం బీజేపీ నాయకులు మండల తహసిల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. లేనిచో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి ప్రభుత్వ మెడలు వంచుతామని బీజేపీ నాయకులు హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లు తూర్పటీ భాస్కర్ జెట్టి సారంగపాణి. సర్పంచ్ లు నాయకులు పబ్బు సతీష్ బండి కళాధర్ మేకల రవి, కొత్తపల్లి రాజు, బుర్ర కరుణాకర్, కట్కూరి అశోక్ రెడ్డి, తుమ్మ శోభన్ బాబు, పెండ్యాల తిరుపతి రెడ్డి, మేడిపల్లి రాజు, చిట్టి సుందరయ్య, ఓసుకుల కీర్తన, ఇజ్జిగిరి సంపత్, పుస్కూరి రాంబాబు, రజనీ కాంత్, బుర్ర కుమారస్వామి, మేర ప్రసాద్, బోయిని సుభాష్, చందర్ సింగ్, మార్క అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

సైదాపూర్, ప్రభాత వార్త:

దేశంలో మొట్టమొదటి సారిగా ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీయేనని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా




నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దొంత సుధాకర్ మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించిన రాజీవ్ గాంధీ చేసిన సేవలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వేముల సాయికుమార్, గుండారపు శ్రీనివాస్, మేకల రవిందర్, సారబుడ్ల రాజిరెడ్డి, లంకదాసరి మల్లయ్య, వేముల శ్రీనివాస్, మునిగంటి సంతోష్, మండల కొమురయ్య, అబ్బిడి కొండాల్ రెడ్డి, మునిపాల రవి, అందె వెంకటేశ్వర్లు, మారుపాక తిరుపతి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అవినీతి ఆరోపణలపై కమిషనర్‌కు ఫిర్యాదు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట నూతన మున్సిపల్ కమిషనర్ గా వచ్చిన మల్లికార్జున్ ని కాంగ్రెస్ పార్టీ, టీజేఎస్ నాయకులు యగ్గని శ్రీనివాస్, అరికిల్ల భానుచందర్ లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జమ్మికుంట మున్సిపాలిటీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బోల్ల సదానందంపై వస్తున్న అవినీతి ఆరోపణలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. గత కొద్దిరోజులుగా చెత్త సేకరణ వాహనాల డ్రైవర్లు సదానందంపై తీవ్ర అవినీతి ఆరోపణలు చేస్తున్నాంని, గతంలో జరిగిన ఏసీబీ అధికారుల విచారణలో లక్షల రూపాయల అవినీతికి సంబంధించి ఇతని పేరే ప్రముఖంగా వినిపించిందని నాయకులు ఫిర్యాదులో వివరించారు. అయినప్పటికీ గత మున్సిపల్ అధికారులు ఇతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విధుల్లో కొనసాగించడంపై స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇటీవల ఓ మున్సిపల్ కౌన్సిలర్ పేరుతో, ఒక మున్సిపల్ డ్రైవర్‌తో మాట్లాడినట్లు చెబుతున్న ఆడియో రికార్డింగ్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోందని వారు గుర్తుచేశారు. ఒక కౌన్సిలర్ బహిరంగంగానే సదానందంపై ఆరోపణలు చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం వల్ల మున్సిపల్ శాఖపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్ స్పందించి తగిన చర్యలు తీసుకోకపోతే, ఈ అవినీతి అంశాన్ని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ (ఆర్ డి ఎం ఏ), జిల్లా కలెక్టర్, అలాగే మున్సిపల్ శాఖ రాష్ట్ర కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి యగ్గని శ్రీనివాస్, తెలంగాణ జన సమితి (టీజేఎస్) యువజన విభాగం జిల్లా అధ్యక్షులు అరికిల్ల భానుచందర్ స్పష్టం చేశారు.




## కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు..

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజవర్గం ఇల్లందకుంట మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్, కనుమల్ల సంపత్ లు మాట్లాడుతూ దేశ ఆధునికీకరణలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. సమాచార సాంకేతిక రంగం, టెలికాం రంగ అభివృద్ధికి ఆయన తీసుకున్న నిర్ణయాలు దేశ ప్రగతికి బాటలు వేసాయని అన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలసాని సుమన్, సర్పంచులు గుత్తికొండ రవికుమార్, మూషిక కుమార్, కోరు కండ్ల శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, ఎక్కేటి సంజీవరెడ్డి, మాజీ ధర్మకర్తలు గోలి రవికిరణ్, గొడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, గూడెం ఓదెలు, ఆరే రమేష్ రెడ్డి, మీసా రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మిట్ట మోహన్ రావు, మూడెడ్ల రమేష్, బుర్ర రమేష్, కేటిక తిరుపతిరెడ్డి, మంకు ఐలయ్య, జక్కు కుమార్, రేనుకుంట్ల రవీందర్, రావుల రాజబాబు, నల్ల అశోక్ రెడ్డి, ఆర్ రాజబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.



## ఎండ తీవ్రతకు విలవిల్లాడుతున్న మూగజీవాలు

### -- పక్షుల కోసం నీటి పాత్రలు ఏర్పాటు చేయండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గత వారం రోజులుగా కురుస్తున్న తీవ్రమైన ఎండలకు నోరులేని మూగజీవాలు, పశుపక్షాదులు విలవిల్లాడుతున్నాయి. ఎండల తీవ్రతతో పాటు ఎక్కడా చుక్క నీరు దొరకకపోవడంతో వడదెబ్బకు గురై అనేక పక్షులు, జంతువులు ప్రాణాలు విడుస్తున్నాయి. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో తాగునీటి ఎద్దడి తీవ్రమైంది. గురువారం హుజురాబాద్ మండలంలో ఎండ తీవ్రతను తట్టుకోలేక రామచిలుక రోడ్డుపై సొమ్మసిల్లి పడిపోయి ప్రాణాలు విడిచింది. రామచిలుకలు రోడ్డుపై ఎండ వేడిమికి తట్టుకోలేక



చనిపోతుండడం చూసి అందరూ చలించి పోయారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మానవత్వంతో స్పందించి, తమ ఇళ్ల ముందర, బాల్కనీలు, మిద్దెలపై, చెట్ల నీడలో చిన్న మట్టి పాత్రల్లో పక్షుల కోసం తాగునీటిని ఏర్పాటు చేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. మనం పెట్టే ఒక చిన్న గిన్నెడు నీరు.. ఓ మూగజీవి ప్రాణాన్ని కాపాడుతుందని, కాబట్టి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఈనెల 22వ తేదీ శుక్రవారం 11 కేవి లైన్ మరమ్మతుల నిమిత్తం హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని కాకతీయ కాలని, బుడగ జంగాల కాలని, బస్ డిపో వెనుక ఏరియాల నందు ఉదయం 7.30 గంటల నుండి 930 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆయన అన్నారు. ప్రజలకు కలుగుతున్న అసౌకర్యాన్ని గమనించి సహకరించగలరని ఆయన అన్నారు.

# యూరియా సరఫరా, ధాన్యం రవాణా నిలిచిపోకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



యూరియా సరఫరా, ధాన్యం రవాణా నిలిచిపోకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి అధికారులను సూచించారు. గురువారం పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో యూరియా బస్తాల అన్‌లోడింగ్ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పాటు లేబర్‌తో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని పరిష్కార చర్యలపై చర్చించారు. ప్రస్తుతం వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం రవాణా కోసం అధిక సంఖ్యలో లారీలను వినియోగిస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న యూరియా ఎరువుల రవాణాకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని రెవెన్యూ, వ్యవసాయ శాఖ తదితర ప్రభుత్వ శాఖల అధికారులతో పాటు పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన లారీ అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడారు. వరి, మొక్కజొన్న రవాణా ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగడంతో పాటు రైతులకు అవసరమైన యూరియా సరఫరా కూడా నిలిచిపోకుండా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి తెలిపారు. యూరియా బస్తాల సరఫరా ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి స్పష్టం చేశారు. అదేవిధంగా రైల్వే వ్యాగన్ల నుంచి యూరియా బస్తాలను లారీలలోకి ఎక్కిస్తున్న లేబర్ దాహార్తిని తీర్చేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక చలివేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై నరేష్, వివిధ శాఖల అధికారులు, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, లేబర్ పాల్గొన్నారు.

# తెలుకుంటలో ఆకతాయుల దుశ్చర్య!!

చెరువు కట్టపై మంటలు.. కాలిన తాటి చెట్లు

ప్రమాదం వెనుక కక్షపూరిత కోణం ఉందా?

జూలపల్లి,ప్రభాతవార్త:పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో గురువారం ఆకతాయుల దుశ్చర్య కలకలం రేపింది. గ్రామ శివారులోని చెరువు కట్ట పై అటు ఇటు అంటుకున్న మంటలు వేగంగా వ్యాపించి పలుచోట్ల తాటి చెట్లు కాలిపోయాయి.ఈ ఘటనతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు.మంటలను గమనించిన స్థానికులు వెంటనే గ్రామపంచాయతీ అధికారులకు సమాచారం అందించగా,సిబ్బందితక్షణమే స్పందించారు.నీళ్ల ట్యాంకర్‌తో సంఘటనా స్థలానికి చేరుకున్న పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లైంది.అయితే ఈ అగ్నిప్రమాదం ఎలా జరిగింది అనే దాని పై గ్రామంలో అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.కొందరు ఇది ఆకతాయుల పని కావ చ్చని భావి స్తుండగా, మరికొందరు కక్షపూరిత చర్య అయ్యి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చెరువు కట్ట పరిసరాల్లో తరచూ యువకుల సంచారం ఉండటంతో ఉద్దేశ పూర్వకంగానే మంటలు పెట్టారా అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది.కాలిపోయిన తాటి చెట్లతో స్థానికులకు నష్టం వాటిల్లినట్లు సమాచారం.ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉండగా, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.



# ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు అవగాహనే మార్గం

-మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు సరైన అవగాహన, ఆరోగ్యకరమైన జీవన విధానాలే మార్గమని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. గురువారం స్థానిక వైశ్య భవన్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 14 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర బాలికల కోసం నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.మెప్మా, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిషోర బాలికలకు స్క్రీనింగ్ టెస్టులు, రక్త పరీక్షలు నిర్వహించారు. అలాగే రక్తహీనత (అనీమియా) సమస్యపై అవగాహన కల్పించి, దాని నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. బాలికలకు షుగర్, బీపీ, ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. హెచ్‌పీవీ వ్యాక్సి న్ ప్రాధాన్యతపై వైద్య నిపుణులు వివరించారు. కిషోర బాలికలు తీసుకోవాల్సి న పోషకాహారం, ఆరోగ్యకర జీవనశైలి, వ్యక్తిగత పరిశుభ్రతపై సూచనలు అందించారు. చిన్న వయస్సు నుంచే ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రమోద్ కుమార్, గర్రెపల్లి పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ఉదయ్ కుమార్, డాక్టర్ సింధూజ, వైద్య సిబ్బంది, కౌన్సి లర్లు, మున్సి పల్ కమిషనర్ రమేష్, సీఓ, ఆర్పీలు, మున్సి పల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# క్రీడలు జీవితంలో భాగం కావాలి

మాజీ జెడ్పీటీసీ ఐలా రమేష్

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

యువత ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలంటే క్రీడలను జీవితంలో భాగంగా మార్చుకోవాలని సుల్తానాబాద్ మాజీ జెడ్పీటీసీ, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఐలా రమేష్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్ కార్యక్రమంలో నాలుగో రోజు సుల్తానాబాద్ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖోఖో, వాలీబాల్ పోటీలకు ఆయన హాజరై మాట్లాడారు.ప్రతిరోజూ ఏదో ఒక క్రీడలో పాల్గొనడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మానసిక ఉల్లాసం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని



సూచించారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఒక్కరూ క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు కొమురవెల్లి భాస్కర్, కందునూరి ప్రకాష్‌రావు, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, కౌన్సి లర్లు శ్రావణి-రాకేష్, శోభ-శ్రీనివాస్, పెద్దపల్లి పేట సెక్రటరీ దాసరి రమేష్, ఖేలో ఇండియా ఖోఖో కోచ్ గెల్లు మధుకర్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, వెంకటేష్, కుమార్, అజ్జు, దుర్గాప్రసాద్, వాకర్స్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



# బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు భద్రతా చర్యలు కట్టుదిట్టం

-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

-బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద తనిఖీ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతలను పరిరక్షించేందుకు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. గురువారం అర్ధరాత్రి బసంత్ నగర్ టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను పోలీస్ కమిషనర్ స్వయంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. అక్రమ రవాణా, నిషేధిత వస్తువుల తరలింపు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. పండుగల సమయంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకునేలా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టీ.ఆర్.ఎస్ జెండా పండుగకు పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్ నియామకం

జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తిస్థాయిలో కృషి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కల్వకుంట్ల కవిత నాయకత్వంలో తెలంగాణ రక్షణ సేన (టీ.ఆర్.ఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "జెండా పండుగ" కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్‌గా సలేంద్ర కొమురయ్య యాదవ్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారికంగా ప్రకటిం చింది. ఈ నెల 20వ తేదీ నుంచి వచ్చే నెల వరకు రాష్ట్రంలోని 33 జిల్లాలు, 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీఆరఎస్ జెండా పండుగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నాయి. కార్యక్రమం విజయవంతం కోసం జిల్లా, నియోజకవర్గాల వారీగా ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రత్యేక దృష్టి సారించారు. పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినందుకు సలేంద్ర కొమురయ్య యాదవ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఎగరవేసి, ఉద్యమకారులు, పార్టీ నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని సలేంద్ర కొమురయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# పెద్దపల్లిలో కిశోర బాలికల ఉచిత ఆరోగ్య శిబిరాలు

డీఎంహెచఓ డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తనిఖీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

కిశోర బాలికల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా మెప్మా ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్.ఎచ్.జి. గ్రూప్ సభ్యుల పిల్లలు అయిన కౌమార దశ బాలికలకు ప్రత్యేక ఆరోగ్య స్క్రీనింగ్ శిబిరాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచఓ డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, కిశోర బాలికల్లో వచ్చే శారీరక మార్పులు, ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించడానికి ఈ శిబిరాలు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ శిబిరాల్లో హిమోగ్లోబిన్, ఆర్‌బిఎస్, బి.ఎం.ఐ వంటి పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షల అనంతరం వచ్చే రిపోర్టుల ఆధారంగా బాలికలకు అవసరమైన తదుపరి వైద్య చికిత్సలు, మందులను ఉచితంగా అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఇదే వేదికగా బాలికలకు ఋతు క్రమ పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ప్రతి కిశోర బాలిక వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత వంటి సమస్యల నుండి బయట పడవచ్చని వైద్యులు అవగాహన కల్పించారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ స్ఫూర్తి, డాక్టర్ సౌమ్యలతో పాటు ఇతర వైద్య మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సేవలు దేశానికి ఆదర్శం

**కొండగట్టు ఆలయ**

**ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

చొప్పదండి,ప్రభాతవార్త:



భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా గురువారం చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో టెలికాం రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకు రావడంతో పాటు, పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేసి 18 సంవత్సరాలు దాటిన యువతకు ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా వారిదేనన్నారు. భవిష్యత్తులో వారి ఆలోచనలను, ఆశయాలను భావి తరాలకు అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి, కౌన్సిలర్స్ గుర్రం రాజేందర్ రెడ్డి,కనుమళ్ళ రాజశేఖర్, వడ్లూరి అనుష శ్యామ్ సుందర్, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, మావూరపు రాములు, ఉప సర్పంచ్ మరం శ్రీనివాస్, దూస కైలాసపతి, మహేషుని మల్లేశం, మార్కెట్ డైరెక్టర్ ఈర్ల స్వామి, చాంద్ పాషా, జహంగీర్, రజాక్, మారు తిరుపతి రెడ్డి,మహిళా నాయకురాలు చిలుముల స్వప్న, గుంటి స్వరూప,సోమిడి శ్రీనివాస్, కళ్యాణపు శ్రీనివాస్,గుర్రం రాజేందర్ రెడ్డి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త



## వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు

## పట్టణ ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలి

**మున్సిపల్ కమిషనర్ నాగరాజు**

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ప్రస్తుతం ఎండాకాలము దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున పట్టణ ప్రజలు మ. 12.00 గంటల నుండి సా.4.00 గంటల వరకు బయటకు వెళ్లకుండ ఉండగలరు. ఒకవేళ అత్యవసర పరిస్థితిలో వెళ్లవలసి వస్తే ఈ తగు జాగ్రతలు పాటించగలనీ కమిషనర్ నాగరాజు కోరారు.వేడి తరంగాలు నుండి తప్పించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి వేడి తరంగాలు, వడగాల్పులు ఎక్కువగా ఉండే సమయంలో బయటకు వెళ్లకుండ ఉండండి. అధిక వేడి ఎండ బారినా పడకుండా తలకు టవల్, రుమాలు లేదా టోపీలు ధరించాలి తెల్లవారు మరియు సాయంత్రం వేళల్లో బయటకు వెళ్లడం మంచిది. డెహైడ్రేషన్‌ను నివారించడానికి ఎక్కువగా నీరు తాగండి, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుకోండి.దేహంలో నీరు సరిపోకపోతే వేడివేడి తరంగాల వల్ల కలిగే ప్రమాదాలు పెరుగుతాయి.ఎండ వేడికి గురికాకుండా ఉండండి, వేడి తరంగాలు ఎక్కువగా ఉండే సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిది. బయటకు వెళ్లవలసి వస్తే కాటన్ తెలుపు మరియు లైట్‌కలర్డ్ బట్టలను ధరించండి. చల్లని ప్రదేశాలలో ఉండటం వలన వేడి తరంగాల నుండి తప్పించుకోవచ్చు. వేడి తరంగాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్, హీట్ ఎక్జాస్టేషన్ మొదలైనవి ఉన్నాయి. రేకుల షెడ్డు కలిగిన ఇంటి యజమానులు ఇంటిలోకి ఆదిక వేడి రాకుండా రేకుల క్రింద తగు జాగ్రతలు పాటించగలరు. భవాన నిర్మాణ కార్మికులు ఆదిక వేడి సమయములో అనగా మ. 12.00 గంటల నుండి 3.00 గంటల వరకు ఎండ తగిలే ప్రదేశములో పనిచేయకూడదు.

## మల్యాల వాసి ఆర్మీ జవాన్ కీసర గణేష్ కు హవల్దార్ ప్రమోషన్

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల కేంద్రానికి చెందిన ఆర్మీ జవాన్ కీసర గణేష్ కు హవల్దార్ ప్రమోషన్ లభించింది, 2009 అక్టోబర్ లో ఆర్మీలో జవాను గా చేరిన గణేష్ 2021 లో నాయక్ ర్యాంకు తో ప్రమోషన్ సాధించి విధులు కూడా సమర్థవంతంగా నిర్వహించాడు, గత 17 సంవత్సరాలు గా ఆర్మీలో కొనసాగుతున్న గణేష్ ఆర్మీ సైనికుడిగా సేవలందించి అంచలంచెలుగా ఎదిగి నాయక్ ర్యాంకు లో విధులు నిర్వహిస్తున్న గణేష్ కు తాజాగా హవల్దార్ ప్రమోషన్ కూడా లభించింది, ప్రస్తుతం పశ్చిమ బెంగాల్ లో డ్యూటీ లో ఉన్న గణేష్ హవల్దార్ గా సెలెక్ట్ కావడం పట్ల ఆర్మీ లెఫ్టినెంట్ కల్నల్ సచిన్ గడ్గిల్ అభినందించారు,ఇదిలా ఉండగా, మల్యాల మండల కేంద్రానికి చెందిన గణేష్ ఆర్మీలో సైనికుడిగా నుండి నాయక్ విధులను సమర్థవంతంగా నిర్వర్తించి మళ్ళీ హవల్దారుగా ప్రమోషన్ పొందడం పట్ల స్థానికులు అభినందిస్తున్నారు,

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

గంగాధర, ప్రభాత వార్త :



మండల పరిధిలోని కాసారం గ్రామానికి చెందిన అట్టపెల్లి రమేష్ గత వారం రోజుల కిందట అనారోగ్యం బారినపడి చనిపోవడం జరిగింది కాగా నిరుపేద కుటుంబానికి చెందిన వీరి కుటుంబం ఆర్థిక సమస్యలతో బాధపడుతుంటే గ్రామ సర్పంచ్ వేముల జ్యోతి దామోదర్ చొప్పదండి నియోజకవర్గం సామాజికవేత్త తుడి లచ్చన్నకు విషయం తెలుపగానే మానవతా హృదయంతో వారి ఇంటికి వెళ్లి బాగోగులు తెలిసి కొని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామ ఉపసర్పంచ్ టి ఎల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు

## ఊరెళ్ళుతున్నారా? ఇల్లు జాగ్రత్త

**ఇంటి యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి**

**మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్**

మల్యాల/ ప్రభాతవార్త



వేసవి సెలవులు రావడంతో తీర్థయాత్రలు, బంధువుల ఇండ్లకు దూర ప్రయాణం , వివిధ కార్యక్రమాలపై వెళ్లే వారు తమ ఇంటి పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని మల్యాల ఎస్ఐ నరేశ్ కుమార్ సూచించారు, ఇటీవల పలు ప్రాంతాలలో దొంగతనాలు జరుగుతున్న దృష్ట్యా, ప్రయాణాలు వెళ్లే వారు తమ ఇంటి కి తాళం వేసి వెళ్ళినప్పుడు తాళం కనిపించకుండా కర్టెన్ తో పాటు లోపల లైటు వెలిగించి ఉంచాలని, ఇంట్లో విలువైన ఆభరణాలు, నగదు, ముఖ్యమైన డాక్యుమెంట్లు ఉంచకుండా లాకర్ లో పెట్టుకోవాలని, ఇంట్లో ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని, స్మార్ట్ అలారం టెక్నాలజీ సిస్టం ఏర్పాటు చేసుకుని దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ కుమార్ మండల ప్రజలకు సూచనలు చేశారు, మండలంలో ప్రత్యేక పోలీసు బృందాలతో పెట్రోలింగ్ జరుగుతున్నామన్నారు, అనుమానిత వ్యక్తులు, వాహనాల పట్ల పోలీసులకు లేదా డయల్ 10వీ కు వెంటనే సమాచారం ఇవ్వాలని పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు,

## సమాచార సాంకేతిక విప్లవానికి నాంది పలికిన నేత రాజీవ్ గాంధీ

మల్యాల /ప్రభాత వార్త

దేశంలో గ్రామీణ సమాచార సాంకేతిక విప్లవానికి నాంది పలికిన నేత రాజీవ్ గాంధీ అని మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు, గురువారం స్థానిక సోనియమ్మ గుడి వద్ద రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించారు, దేశ సమగ్ర అభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని వారన్నారు,

## పురపాలక వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలి

**కమిషనర్ నాగరాజు**

చొప్పదండి,ప్రభాతవార్త:



పురపాలక సంఘం చొప్పదండి పరిధిలోని పట్టణ ప్రజలకు మునిసిపల్ కార్యాలయంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశామని, ఈ ప్లాంట్ ను పట్టణ ప్రజలు వినియోగించుకొని లబ్ధి పొందాలని చొప్పదండి మున్సిపల్ కమిషనర్ నాగరాజు కోరారు. ఈ మేరకు గురువారం ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ కు పట్టణంలోని మంచినీళ్ళ బావి నుండి నీటిని తీసుకొని శుద్ధిచేసి ప్యూరిఫైడ్ వాటర్ అందించడం జరుగుతుందని తెలిపారు. 20 లీటర్ల క్యాంపు కేవలం ఐదు రూపాయలు మాత్రమే కాయిన్ బాక్స్ లో వేసి ప్యూరిఫైడ్ వాటర్ ను పొందాలని పట్టణ ప్రజలను కమిషనర్ నాగరాజు కోరారు.

## 13వ వార్డులో ముమ్మరంగా పెన్షన్ ఈకేవైసీ ప్రక్రియ

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పెన్షన్ లబ్ధిదారుల ముఖచిత్ర ధ్రువీకరణ ఈ కేవైసీ ప్రక్రియ చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో విజయవంతంగా కొనసాగించారు. 13వ వార్డు కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వార్డు పరిధిలోనే ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా మొదటి రోజు ప్రతిభ స్కూల్, మరిమడ్ల వాడ ప్రాంతాలలో ఈకేవైసీ ప్రత్యేక కేంద్రాలను నిర్వహించారు. ఈ కేంద్రాలకు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ముఖచిత్ర ధ్రువీకరణను పూర్తి చేసుకున్నారు. సాంకేతిక ఇబ్బందులు రాకుండా వార్డు సిబ్బంది లబ్ధిదారులకు తగిన సహాయం అందిస్తూ ప్రక్రియను వేగవంతం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ జిట్ట మంగ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 16 నుండి జూన్ 15 వరకు ఈకేవైసీని తప్పనిసరి చేసిందని, వృద్ధులు, వికలాంగులు వేరే ప్రాంతాలకు వెళ్లి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే వార్డులోని ప్రతిభ స్కూల్, మరిమడ్ల వాడలలో ఈరోజు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తెలిపారు. జూన్ 15 లోపు వార్డులోని పెన్షన్ లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఈ కేవైసీ ని నూటికి నూరు శాతం పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కొమురయ్య మరియు ఇమ్రాన్, సహాయక సిబ్బంది, స్థానిక కాలనీ పెద్దలు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సాంకేతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూమ్ మధు

పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో తిప్పాపురం రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుమ్ మధు మాట్లాడుతూ.. దేశ సాంకేతిక, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతి కోసం ఆయన చేసిన త్యాగాలు వృథా పోనివ్వబోమని స్పష్టం చేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఆధునిక ప్రపంచం వైపు నడిపించడంలో రాజీవ్ గాంధీ పోషించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. భారతదేశంలో నేడు మనం చూస్తున్న సమాచార సాంకేతిక , టెలికాం విప్లవానికి రాజీవ్ గాంధీ అప్పట్లోనే పునాది వేశారని గుర్తు చేశారు.రాజీవ్



గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, కౌన్సిలర్లు ఏల శ్రీనివాస్, కొక్కుల బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పీర్ మొహమ్మద్, దుర్గం పరశురాం, కట్కూరి శ్రీనివాస్, ఇన్నారెడ్డి, ముప్పిడి శ్రీధర్, అక్కనపల్లి నరేష్, నాగుల విష్ణు, తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు లేని అక్రమ మట్టి రవాణాపై అధికారుల కొరడా

టిప్పర్ స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**చందుర్తి / ప్రభాతవార్త:**



చందుర్తి మండలం రామన్నపేట తిమ్మాపూర్ గ్రామ శివారు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గురువారం అక్రమంగా మట్టిని తరలి స్తుండగా పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకు న్నారు, సమీప గుట్ట ప్రాంతంలో జేసీబీ ఏర్పాటుచేసి రైతుల పేరిట మట్టిని తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు, ఆశిరెడ్డిపల్లె తిమ్మాపూర్,నర్సింగాపూర్ గ్రామాలలో అక్రమ మట్టి వ్యాపారం జోరుగా జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.నెలరోజుల క్రితం నర్సిం గాపూర్ గ్రామానికి చెందిన నరేష్ అక్రమంగా మట్టి తరలి స్తుండగా ఎస్సై రమేష్ పట్టుకు న్నారు. అలాగే పది రో జుల క్రితం ఆశిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి మట్టిని తరలి స్తుండగా టిప్పర్‌ను పట్టు కొని ఒక్కొక్క టిప్పర్‌కు 20, 000 విధించారు.ఈ రెండు సంఘట నలు మరవకముందే మళ్లీ ఆశిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డితో పాటు మరో వ్యక్తి గురువారం ఉదయం నుండి మట్టిని తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు ఎస్సై రమేష్ తన సిబ్బందితో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకుని అక్రమంగా మట్టిని తరలిస్తున్న మహేందర్ రెడ్డి కి చెందిన టిప్పర్ ను పట్టుకొని చందుర్తికి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై వేములవాడ రూరల్ పోలీసుల ప్రత్యేక దృష్టి

-నార్కోటిక్ జాగిలంతో కిరాణా, పాన్ షాపులు,
బస్టాండ్ ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు
-మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తప్పవు
-ఎస్ఐ వెంకట్రాజం

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**

వేములవాడ రూరల్ మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులు, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో నార్కోటిక్ జాగిలం సహాయంతో విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తని ఖీ చేశారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా నిరంతరం ప్రత్యేక డ్రైవ్‌లు కొనసాగుతున్నాయని అధికా రులు తెలిపారు. యువత మత్తు పదా ర్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే



పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.ప్రజల సహకారంతోనే డ్రగ్స్, గంజాయి నిర్మూలన మరింత సమర్థవంతంగా సాగుతుందని వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం పేర్కొన్నారు. మత్తు పదార్థాల విక్రయాలు, నిల్వలు, రవాణా చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు.

# ఆత్మ కమిటీలో బండ శ్రీనివాస్ యాదవ్‌కు స్థానం

ఘన సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

- రైతాంగ సేవే లక్ష్యమని వ్యాఖ్య

**వేములవాడరూరల్ ప్రభాతవార్త:**వేములవాడ రూరల్ మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బండ శ్రీనివాస్ యాదవ్ వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ సభ్యుడిగా నియమితులవడం పట్ల స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో ఈ అవకాశం దక్కిందని నాయకులు పేర్కొన్నారు. బండ శ్రీనివాస్ యాదవ్ రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ గ్రామీణ స్థాయిలో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని కొనియాడారు. రైతాంగ అభివృద్ధి కోసం ఆయన మరింత సమర్థంగా పనిచేస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు వంగపల్లి మల్లేశం, ఎడపల్లి అనిల్, ఉప సర్పంచులు అనిల్, మల్లేశం,



ప్రముఖ నాయకులు నాగరాజు, సురేష్, చిలక ప్రభాకర్ తదితరులు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో ఆత్మ కమిటీ కీలక పాత్ర పోషించాలని సూచించారు.సన్మానానికి స్పందించిన బండ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.

# ఆత్మ కమిటీ చైర్మన్ గా ముకుంద రెడ్డి

**చందుర్తి / ప్రభాతవార్త** వేములవాడ డివిజన్ అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ కమిటీ) నూతన కమిటీని నియమిస్తూ వ్యవసాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు..వేములవాడ వేములవాడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గా చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సింగల్ విండో చైర్మన్ ముస్కు ముకుంద రెడ్డి నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది, ఈ కమిటీలో 25 మంది సభ్యులను నిమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. 25 మందిలో చందుర్తి మండలం నుండి మ్యాథరి లక్ష్మీరాజం, దారం లహరి ని కమిటీ సభ్యులుగా నియమించారు,ఆ నూతన ఆత్మ కమిటీ చైర్మన్ ముకుంద రెడ్డి మాట్లాడుతూ ఆత్మ కమిటీ చైర్మన్ గా తన నియమకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ముకుంద రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



# వేములవాడ వార్త

# విద్యుత్ కనెక్షన్ల మంజూరు కోసం ఎమ్మెల్యేకు వినతి

చందుర్తి / ప్రభాతవార్త



వ్యవసాయ భూములకు విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతూ చందుర్తి మండలం మల్యాల , లింగంపేట గ్రామాలకు చెందిన రైతులు స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు విజ్ఞప్తి చేశారు,లింగంపేట గ్రామ శివారులో గల తమ వ్యవసాయ భూములలో దాదాపు ఒక కిలోమీటర్ దూరం వరకు విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో లూజ్ వైర్ లాక్కొని పంటలు సాగు చేస్తున్నట్లు రైతులు పేర్కొన్నారు. దీంతో బోరు మోటర్లపై లోడ్ పడి వైరు కాలిపోవడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో తోకల తిరుమల్, పల్లికొండ రాములు, పల్లికొండ రవి, కొండూరి మల్లేశం, కొండూరి కొండయ్య ,కొండూరి నారాయణ, పల్లికొండ సంజీవ్, కోరుట్ల గంగాధర్, ఇల్లుటపు గణేష్ , కల్లెడ శైలేశం , గడ్డం లచ్చవ్వ తదితరులు ఉన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు యువతకు ఆదర్శం

కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు మానుక సత్యం

ప్రభాతవార్త,కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానుక సత్యం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మానుక సత్యం మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం విశేష సేవలు అందించారని, దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, సేవా భావం ప్రతి యువతకు ఆదర్శంగా నిలవాలని అన్నారు.దేశ అభివృద్ధి, సాంకేతిక రంగ పురోగతికి రాజీవ్ గాంధీ చేసిన కృషిని యువత గుర్తుంచుకోవాలని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గచ్చుకాయల ఎల్లయ్య ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బండి ప్రభాకర్, జిల్లా నాయకులు గొట్టె రుక్మిణి, చేపూరి గంగాధర్, చందనగిరి గోపాల్, నాలుక సత్యం, కర్రోళ్ల భాస్కర్, ఆయాగ్రామల సర్పంచులు,డైరెక్టర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి యూత్ అండగా..

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్య బారిన పడి మృతి చెందిన మంగళగిరి మణెవ్వ కుటుంబానికి యూత్ అండగా నిలిచారు. మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన మంగళగిరి మణెవ్వ కుటుంబానికి గ్రామానికి చెందిన బ్రహ్మం యూత్ సభ్యులు 25 కిలోల బియ్యం బస్తా ను కూతురు సావిత్రి కి అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ మణెవ్వ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఇక్కడ సుంకర మహేష్, కనక సిద్ధి రాములు, సాసాల శ్రీనివాస్, ప్రసాద్,శేఖర్, భూమయ్య లు ఉన్నారు.



మంథని వార్త

# పట్టణంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

-మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని ప్రభాతవార్త:



మంథని మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో నీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. గురువారం మంథని మున్సిపల్ పరిధి లోని 11వ వార్డులో గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి వద్ద ఏర్పాటు చేసిన బోర్వెల్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహిందర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని వార్డుల్లో నూతనంగా బోర్వెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రజలు నీటి సమస్యను అధిగమించే విధంగా మున్సిపల్ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని ప్రజలు తమ ప్రాంతంలో ఉన్న నీటి సమస్యను మున్సిపల్ పాలకవర్గం దృష్టికి తీసుకురావాలని కోరారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రధాన ప్రాంతాల్లో చలివేంద్రాలను, మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పట్టణంలోని ప్రధాన వ్యాపార కూడలికైన గాంధీ చౌక్ ప్రాంతాన్ని ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన వాగ్దానం మేరకు సుందరీ కరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని దీనికోసం ప్రణాళికలను తయారు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ను గాంధీ చౌక్ గణేష్ ఉత్సవ సమితి ప్రత్యేక సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు కొమురోజు చంద్రమోహన్, సలహాదారుడు కొమురోజు మారుతి, సభ్యులు కొమ్ము రోజు శ్రీనివాస్, సిరిపురం రమేష్, గుడిమల్ల కుమార్, ఒల్లల అశోక్, కొమురోజు మధుకర్, లింగం నారాయణ, కొమురోజు సుమన్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ తోట రాజలింగం, కాంగ్రెస్ నాయకులు జంబోజు సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకుడు గోటి కార్ కిషన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం

-పెరిక కుల బంధువులకు ఇంటి ఆడబిడ్డలా అండగా నిలుస్తున్న సంధ్యారాణి

-పెరిక సంఘం ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలు కందుల సంధ్య రాణికి ఘన సన్మానం

ముత్తారం, ప్రభాతవార్త:

బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కందుల సంధ్యారాణి నియామకం హర్షణీయమని పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు దుండే మల్లేశం అన్నారు. పెరిక సంఘం ఆధ్వర్యంలో లింగాపూర్ గ్రామంలోని ఆమె నివాసంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి పూలబొకే అందజేసి సన్మానించారు. అనంతరం పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు దుండే మల్లేశం మాట్లాడుతూ కందుల సంధ్య రాణిని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా నియమించడం పెరిక సంఘానికి గర్వకారణమని పేర్కొన్నారు. కందుల సంధ్య రాణి ప్రజాభిమానంతో ఎంపీటీసీగా, ఎంపీపీగా, రెండుసార్లు జెడ్పీటీసీగా విజయం సాధించి ప్రజలకు విశేష సేవలు అందించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో, బీసీ వర్గాల అభ్యున్నతిలో, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆమె చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. ఆమె



సేవలను గుర్తించిన బీజేపీ రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు అప్పగించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. సంధ్య రాణి పెరిక కుల బంధువులకు ఇంటి ఆడబిడ్డలా అండగా నిలుస్తూ, బీసీల ఐక్యత, సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. సంధ్య రాణి భవిష్యత్తులో కూడా బీసీ వర్గాల అభివృద్ధికి, సమాజ సేవకు మరింత కృషి చేయాలని సంఘ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం జిల్లా అధ్యక్షులు దుండే మల్లేశం, అసోసియేట్ అధ్యక్షులు గోవిందుల ఆనంద్, రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు పోతరాజుల అంజయ్య, ఆర్థిక కార్యదర్శి కందుల సత్యనారాయణ, కనకరాజు, మద్ది కుమార్, ఆకుల సత్యనారాయణ, మీస వికాస్, కందుల సతీష్, బోడకుంట రవీందర్, అలిశెట్టి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ శాఖలో అక్రమాలపై హైకోర్టులో పిటిషన్

**మంథని ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా సంక్షేమ శాఖలో ఆర్థిక, పరిపాలనా అక్రమాలు జరిగినట్లు ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో దాఖలైన పిటిషన్ ప్రస్తుతం విచారణలో ఉంది. ఈ పిటిషన్‌లో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి పి. వేణుగోపాలరావు సహా పలువురు అధికారులను ప్రతివాదులుగా చేర్చినట్లు పిటీషనర్ పుట్ట ముకేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని మండలం ఎరుకలగూడెంకు చెందిన పుట్ట ముకేష్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్, విజిలెన్స్ కమిషనర్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తదితర అధికారులను ప్రతివాదులుగా పేర్కొన్నారు. పిటిషన్‌లో పేర్కొన్న ఆరోపణల ప్రకారం సంక్షేమ శాఖ పరిధిలో సుమారు రూ.23 లక్షల నిధుల వినియోగంపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. అదేవిధంగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాలు, వేతనాల చెల్లింపులు, 51225 నాటి నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేసిన 16 పోస్టుల నియామకాల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఆరోపించారు. అలాగే సంబంధిత వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో హైకోర్టును కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ కేసు పెండింగ్‌లో ఉండగా, విచారణ అనంతరం తదుపరి పరిణామాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.

## అనాథ మహిళను అనాథాశ్రమంలో చేర్పించిన పోలీసులు

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలో అనాథ మహిళను మంథని పోలీసులు ఆనాథ శరణాలయం కరీంనగర్ లో చేర్పించారు. గురువారం పట్టణంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో గుర్తించిన పోలీసులు ఆమె వివరాలు తెలుసుకొని కరీంనగర్ లోని అనాథ శరణాలయం లో మంథని ఏఎస్ఐ మల్లయ్య ఆధ్వర్యంలో అప్పగించారు. పోలీసులు చేసిన ఈ చర్య పట్ల పలువురు అభినందించారు.

## సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

ఎ పి ఎ జి.యం

**రామగిరి ప్రభాతవార్త:** సమిష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగానిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా అడ్రియాల లాంగ్ వాల్ గని నందు గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, సమిష్టి కృషితో, పని గంటలు పెంచుతూ భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్టేటుజియులు బండి సత్యనారాయణ, బి.వి. సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్దన్, ఐఈ డిజియం బి.టి. మురళీ కృష్ణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఫైనాన్స్ అధికారి భరత్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రఘురామ్, మేనేజర్ పెంచలయ్య, డి వై పిఎం సునీల్ ప్రసాద్, పిట్ సెక్రెటరీలు గంగాధర్, కొమురయ్య ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



## సబ్సిడీపై రైతులకు జీలుగ విత్తనాలు పంపిణీ

ఏవో చిందం శ్రీకాంత్



**రామగిరి ప్రభాతవార్త** రామగిరి మండలంలో 50శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. ఏఆర్ఎస్‌కె బేగంపేటలో 233 బ్యాగులు డీసీఎంఎస్ కల్వచర్లలో 166 బ్యాగుల అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఒక బస్తా 30 కేజీల జీలుగ సబ్సిడీ పై రైతు 2452.50 రూపాయలు చెల్లించాలని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ బుక్కు మరియు ఆధార్ కార్డు జిరాక్స్‌తో క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను పర్మిట్ పొంది, విక్రయ కేంద్రాలలో జీలుగు విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఏవో శ్రీకాంత్ మాట్లాడుతూ పచ్చి రొట్టె ఎరువులు అయిన జీలుగ విత్తనాలు వాడడం వల్లభూమిలో సేంద్రీయ గర్భం పెరుగుతుందని, నత్రజని స్థిరీకరణ పెరిగి యూరియా వాడకం తగ్గుననీ నేలలో నీటిని పట్టి ఉంచే గుణం పెరగడం ద్వారా అధిక దిగుబడి సాధించా వచ్చున్నారు.

## 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన క్వాలిటీ ఆడిట్ కంట్రోలర్

అత్యవసర వైద్య పరికరాలు, ఔషధాల పనితీరుపై పరిశీలన, సంతృప్తి వ్యక్తం

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో 108 అంబులెన్స్‌ను తెలంగాణ రాష్ట్ర అత్యవసర సర్వీసు ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ (ఈ.ఎం.ఆర్.ఐ) సంస్థ క్వాలిటీ ఆడిట్ కంట్రోలర్ ఫయాజ్ గురువారం తనిఖీ చేపట్టారు. అంబులెన్స్‌లో వినియోగిస్తున్న ఔషధాలను, అత్యవసర వైద్య పరికరాలు, వాటి పనితీరు, పలు రకాల ఆక్సిజన్ సిలిండర్ల నిర్వహణను పరిశీలించారు. గత కొద్దిరోజులుగా అటెండ్ అవుతున్న కేసుల వివరాలను, జి.పి.ఎస్ ట్రాకింగ్ సిస్టంను, వెహికిల్ స్థితిగతులను, పలు రికార్డులను ఆడిట్ చేశారు. ముత్తారం మండల పరిధిలో 108 అంబులెన్స్ అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 108 పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ జంపాల కుమారస్వామి, ముత్తారం 108 అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ప్రశాంత్, పైలెట్ రాజేందర్ పాల్గొన్నారు.

## యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్‌తో ఆకస్మిక తనిఖీలు

మంథని ప్రభాతవార్త:

మంథని పోలీస్ స్టేషన్ పరిధిలో పెద్దపల్లి నార్కోటిక్ బృందం, మంథని పోలీసులు సంయుక్తంగా యాంటీ నార్కోటిక్స్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి గురువారం మంథని బస్టాండ్ పరిసర ప్రాంతాలు, పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్‌లోని ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. బైక్ పార్కింగ్ ప్రాంతాలు, ఆటో స్టాండ్లు, హోటళ్లు, పాన్ షాపులు, అనుమానాస్పద ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని మంథని ఎస్ఐ రమేష్ హెచ్చరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడమే లక్ష్యంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.



# రైతుపై దాడి చేసి బంగారం.. నగదు దోపిడి చేసిన గుర్తు తెలియని దుండగులు

కేసునమోదు చేసిన పోలీసులు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తూర్పాయగూడెం గ్రామం కట్టంగూరు మండలం జిల్లా నల్లగొండ జిల్లాకు చెందిన నల్లమల్ల ఆంజనేయులు అనే రైతు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.తేదీ 2005 2026 రోజున మధ్యాహ్నం ఆవుల రాములు అనే వ్యక్తి ఆటో ట్రాలీ నంబర్ టిఎస్ 08 యుడి 5457 గలదానిని కిరాయికి తీసుకొని పెద్దపల్లి జిల్లాలోని పొత్కపల్లికి వెళ్లి అక్కడ వంగ సదానందం వద్ద మూడు ఎడ్లని కొనుక్కొని ఆ ఎడ్లని ఆటో ట్రాలీలో ఎక్కించుకొని రాత్రి అందాజ 10:30 గంటలకు ఇందిరానగర్ వైపు వెళుతూ ఉండగా మార్గమ్మధ్యలో రాత్రి అందాజ 12:30 గంటలకు జమ్మికుంట పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద కొంతమంది ఆటో ట్రాలీకి అడ్డుగా నిలబడి మీరు ఎక్కడి నుండి వస్తున్నారు. దొంగతనంగా ఎడ్లను తీసుకొని వస్తున్నారా అంటూ రైతుని, డ్రైవర్ నీ కిందికి దింపి చేతులతో కొట్టుకుంటూ ఎఫ్ సి ఐ గోదాం ముందుగల మేకల మార్కెట్ వద్దకి తీసుకొని వెళ్లి బెదిరించుకుంటూ బలవంతంగా రైతు వద్ద నుండి 8000 రూపాయలు లాక్కొని తన సెల్ ఫోన్ తీసుకొని పిన్ నెంబర్ చెప్పమని కొట్టి తన ఫోన్ నుండి 3000 రూపాయలు ఫోన్ పే ద్వారా పంపించుకున్నారు. కుడి చేతికి ఉన్న బంగారు ఉంగరంలో కూడా తీసుకున్నారు.తర్వాత రైతుతో వచ్చిన డ్రైవర్ ఆవుల రాములను కొట్టి అతని వద్ద నుండి 1000 రూపాయల లాక్కొని అతని ఫోన్ పే నుండి కూడా 6000 రూపాయలు కొట్టించుకున్నారు. తరువాత రైతునీ, డ్రైవర్ని అక్కడినుండి తీసుకొని ఇంకా లక్ష రూపాయలు ఇవ్వమని రైల్వే స్టేషన్ వద్దకు అందాజా ఉదయం 3:30 గంటలకు తీసుకొని వస్తూ ఉండగా రైతు అతనితో వచ్చిన డ్రైవర్ అరిచి మొత్తుకోగా అక్కడికి జనం వచ్చేది చూసి అందరూ కలిసి అక్కడి నుండి పరారీ అయినారు. రైతు అతనితో ఉన్న డ్రైవర్ని బెదిరించి 1/2 తులం బంగారు ఉంగరం దాని విలువ సుమారు 20000, డబ్బులు 18000 మొత్తంగా 38 వేల రూపాయలు సుమారుగా 11 మంది గుర్తు తెలియని వ్యక్తులు తమ వద్ద నుండి తీసుకున్నారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## సరైన గుర్తింపు పత్రాలు లేకుండా గదులను అద్దెకు ఇవ్వకూడదు

-ధర్మపురి ఎస్ఐ మహేష్

ధర్మపురి,ప్రభాతవార్త:

సరైన గుర్తింపు పత్రాలు లేకుండా యాత్రికులకు లేదా ఇతర ఏ వ్యక్తులకైనా గదులను అద్దెకు ఇవ్వకూడదని ధర్మపురి ఎస్సై మహేష్ లాడ్జ్ నిర్వాహకులకు సూచించారు.ధర్మపురి పట్టణంలో నిర్వహిస్తున్న లాడ్జ్ లు,గెస్ట్ హౌస్ లు,అద్దె గదులను సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్సై తమ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.ఈ



సందర్భంగా గెస్ట్ హౌస్ నిర్వాహకులతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటిం చాలని, ప్రతి లాడ్జ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో వాటి పని తీరును తరచుగా గమనిస్తూ ఉండాలని, రికార్డులను సక్రమంగా నిర్వహిం చాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులు అద్దె గదుల కోసం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముమ్మరంగా సాగుతున్న ఆసరా పింఛన్ల ఈకేవైసీ ప్రక్రియ

పర్యవేక్షి ంచిన వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఆసరా పింఛన్‌దారుల ఈ కేవైసీ ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనల మేరకు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు, చింతకుంట విజయరమణ రావు ఆదేశాల మేరకు గురువారం 3వ వార్డులో పింఛన్ల ఈకేవైసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్ స్వయంగా దగ్గరుండి సుదీర్ఘంగా పర్యవేక్షి ంచారు. వృద్ధులు, వికలాంగులు, ఇతర పింఛన్‌దారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఈకేవైసీ పూర్తి చేసుకునేలా అవసరమైన వసతులను కల్పించారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మొలుగూరి కమల్ మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు ఎలాంటి అంతరాయం లేకుండా సకాలంలో అందేందుకే ఈకేవైసీ ప్రక్రియను చేపట్టడం జరుగుతుందన్నారు. వార్డులోని ప్రతి ఒక్క పింఛన్‌దారుడు తప్పనిసరిగా తమ ఆధార్ అనుసంధానంతో ఈకేవైసీని పూర్తి చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు సహకారంతో వార్డులో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. పింఛన్‌దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు నాయకులు, స్థానిక లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రక్తదాత రవికి సన్మానం చేసి అభినందనలు తెలిపిన డాక్టర్స్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ జగిత్యాల బ్లడ్ బ్యాంకులో గురువారం 74 వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేసిన జగిత్యాల పట్టణానికి చెందిన కనపర్తి రవిని హాస్పిటల్ సూపరిండెంట్ డా: కృష్ణమూర్తి ప్రిన్సిపల్ డా: సునీల్ డా: సైఫ్ డా: జైపాల్ రెడ్డి డా: ప్రవీణ్ డా: గీతా డా: రాణి డా: విజయ్ రెడ్డి .. మరియు బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారురక్తదానం చేయండి.. ..ప్రాణదాతగా నిలవండి అని రవి పేర్కొన్నారు

## బాపూజీ నగర్‌కి చెందిన వ్యక్తి మృతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపూజీ నగర్‌కు చెందిన రావులపల్లి రాధాకృష్ణ (42) మృతి చెందిన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాధాకృష్ణ పెయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. గత ఐదు సంవత్సరాలుగా కుటుంబ కలహాల కారణంగా భార్యతో వేర్వేరుగా నివసిస్తున్నాడు. భార్య దూరమైన తర్వాత మద్యానికి బానిసై, ఎలాంటి పని చేయకుండా బయటే తిరుగుతూ ఉండేవాడని తెలిపారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో శివాజీ నగర్ మార్కెట్ ప్రాంతంలో రాధాకృష్ణ అపస్మారక స్థితిలో ఉన్నట్లు కూరగాయల వ్యాపారి ఫోన్ ద్వారా ఆయన పెద్ద కుమారుడు రావులపల్లి లక్ష్మణ్‌కు సమాచారం అందించాడు. వెంటనే అక్కడికి చేరుకుని చూడగా రాధాకృష్ణ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.రాధాకృష్ణ మృతి వడదెబ్బ కారణంగా జరిగిందా లేదా ఇతర కారణాలున్నాయా అన్న కోణంలో విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఎస్సై మనోహర్ వెల్లడించారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన ముస్తా బాద్ మండలం చిప్పల పెల్లి గ్రామములో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిప్పల గ్రామానికి చెందిన చందన వెంకటయ్య అనారోగ్య కారణాల రీత్యా జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో ఉన్న దూలానికి ఉరి వేసుకుని మృతి చెందినాడని మృతుని కొడుకు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గణేష్ తెలిపారు.

## బియ్యం పంపిణీ చేసిన నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండలం తెలుకుంట గ్రామంలో బేతి లక్ష్మారెడ్డి భార్య (బేతి స్వప్న) ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ తరుపున 25 కిలోల బియ్యం నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు,సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగా బేతి లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు నాంపల్లి చంద్రమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు నాంపల్లి స్వామి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ధర్మపురి వార్త

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

ధర్మపురి,ప్రభాతవార్త:



భారతదేశానికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాట ద్వారా మున్సిపల్ కార్యాలయానికి 2.8 లక్షల ఆదాయం

ధర్మపురి,ప్రభాతవార్త

ధర్మపురి పట్టణంలో నిర్వహిస్తున్న శనివారం సంత వేలంపాట ద్వారా ధర్మపురి మున్సిపల్ కార్యాలయానికి రూ.280000 ఆదాయం సమకూరింది. ధర్మపురి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం శనివారం సంత వేలాన్ని నిర్వహించారు. ఇట్టి వేలంపాట కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అధ్యక్షత వహించగా, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు హాజరయ్యారు.వేలంపాటలో ముగ్గురు వ్యక్తులు పాల్గొనగా,ధర్మపురికి చెందిన రాజారపు గుండయ్య రూ.280000లకు అత్యధిక వేలం పాట పాడి టెండర్ ను దక్కించుకున్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

-ఎస్సై మహేష్

ధర్మపురి,ప్రభాతవార్త



గంజాయి,ఇతర మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలతో యువకులు తమ భవిష్యత్తును పాడు చేసుకోకూడదని ధర్మపురి ఎస్సై మహేష్ సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎస్సై మహేష్ తమ సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పట్టణంలో పలుచోట్ల ట్రెయిన్డ్ డాగ్ స్క్వాడ్ సహాయంతో తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని పలు కిరాణా దుకాణాలు,టీ కొట్లు,పాన్ షాప్స్, తదితర వ్యాపార సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజానికి అండగా ఉండాల్సిన యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇందుకోసం స్థానికులు సైతం సహకరించాలని సూచించారు.ఎవరైనా గంజాయిని విక్రయించిన లేదా వినియోగించిన పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయండి

## రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





దాన్ని కొనుగోలు పక్రియ మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మం కుమార్ అధికారులను ఆదేశించారుగురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల పురోగతిపై పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ యాజమాన్యాలతో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృదుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృదుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారిత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల జిల్లాలో వరి ధాన్యం అధిక దిగుబడి వచ్చినందున కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, మిల్లులకు వెంటనే తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తరలించిన ధాన్యం మిల్లుల్లో కూడా సత్వరమే అన్లోడింగ్ జరగాలని స్పష్టం చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు నుంచి మిల్లుల్లో అన్లోడింగ్ వరకు ప్రతి దశలో వేగం పెంచాలని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు దాదాపు 50 శాతం వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయినందున ఇందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మిల్లర్లకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో సమన్వయంతో రాబోయే రోజుల్లో జూన్ 7 వరకు కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని 441 కొనుగోలు కేంద్రాల్లో ఈరోజు వరకు 3.40 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వచ్చిందని 2.61 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి కొనుగోలు చేశామని అన్నారు. దీనికి సంబంధించి 27621 మంది రైతులకు 424.10 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ఆరవ స్థానంలో ఉన్నదని అన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు వచ్చిన ధాన్యానికి సరిపడే గోదాములు అందుబాటులో ఉన్నాయని అంచనాలకు మించి ధాన్యం వస్తే జిల్లాలోని ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని, పెద్ద పెద్ద పెల్లి లోని గోదాములకు తరలించాలని అన్నారు. ముఖ్యంగా మిల్లుల వద్ద వచ్చిన ధాన్యం అన్లోడింగ్ చేయుటకు హమాలీల కొరత ఉందని వాటిని అధిగమించాలని తగిన ఏర్పాట్లు చేయాలని మిల్లర్లకు సూచించారు. అన్ని శాఖల అధికారులు, మిల్లర్లు, రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సమన్వయంతో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. మిల్లర్ల సమస్యలను, రైతుల సమస్యలను తీర్చుటకు అన్ని విధాలుగా సహకరిస్తామని అన్నారు. రాష్ట్ర మంత్రిగా, స్థానిక జిల్లా మంత్రిగా పూర్తి బాధ్యతలు తీసుకొని అందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ సమావేశంలో మిల్లర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చినందున వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాలో మొక్క జొన్న, వరి ధాన్యం అధిక దిగుబడి వచ్చినందున సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సమన్వయంతో రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లు విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు మరియు వ్యాపారస్తులు (మిల్లర్లు) బాగుండాలని అన్ని విధాల సహకారం అందిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద మిల్లుల వద్ద హమాలీల కొరత ఉన్నదని వాటిని సమన్వయంతో అధిగమించాలని అన్నారు. వరి ధాన్యం బస్తాల బరువు తగ్గిస్తే లోకల్ హమాలీలు ఆసక్తి చూపుతారని అన్నారు. వ్యయం ప్రయాసలకు ఓర్చి రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యం మరియు మొక్కజొన్నను కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దు అని అన్నారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోళ్లు చేస్తుందని అన్నారు. ఇదే ఉత్సాహంతో సమన్వయంతో అందరం కలిసి రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్ళను జూన్ 7 లోపు విజయవంతంగా పూర్తి చేసుకుందామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో దాదాపు 50 శాతం వరి ధాన్యం కొనుగోళ్లు పూర్తయ్యాయని అన్నారు. ఇందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, మిల్లర్లకు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అభినందనలు తెలిపారు. మిగతా ధాన్యం జూన్ 7 వరకు కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలోని 441 కొనుగోలు కేంద్రాల్లో ఈరోజు వరకు 3.40 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం వచ్చిందని 2.61 లక్షల మెట్రిక్ టన్నుల ప్యాడి కొనుగోలు చేశామని అన్నారు. దీనికి సంబంధించి 27621 మంది రైతులకు 424.10 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని అన్నారు. వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా 6 వ స్థానంలో ఉన్నదని అన్నారు. జిల్లాలో 5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లాలో చెక్ పోస్టు ఏర్పాటు చేసి దాదాపు రోజుకు 30 నుండి 35 వరకు వాహనాలను కొనుగోలు కేంద్రాలకు తరలించి ధాన్యం మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఆరు గంటలకు ఒకసారి రిపోర్టులు తీసుకొని పర్యవేక్షిస్తునట్లు తెలిపారు. అదేవిధంగా 163 డీసీఎం, 678 లారీలు, 100 ట్రాక్టర్లు లను ధాన్యం తరలించుటకు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎస్. దినేష్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డిఓలు మధు సూదన్, జివాకర్ రెడ్డి, నరసింహ రావు, జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, పౌరసరఫరాల డిఎం జితేంద్ర ప్రసాద్, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత అధికారులు, మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం మరియు తదితరులు పాల్గొన్నారు.

# భానుడి భగభగలు.. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి

కోనరావుపేట ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలో ఎండ తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం నుంచే భానుడు భగ్గుమంటుతుండగా, మధ్యాహ్నం 43 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదైంది. సాయంత్రం 4 గంటల సమయంలో కూడా 45.6 డిగ్రీల వేడి కొనసాగడంతో ప్రజలు తీవ్ర ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారు. గాలి లేకపోవడం, తేమ అధికంగా ఉండటంతో పట్టణంతో పాటు గుట్టల ప్రాంతాల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాత్రి వేళల్లో కూడా ఉష్ణోగ్రతలు తగ్గకపోవడంతో ప్రజలకు ఉపశమనం లభించడం లేదు. వడగాల్పుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు మధ్యాహ్నం 12 నుంచి 4 గంటల వరకు బయటకు రావద్దని, ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్ల తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దీంతోపాటు వడదెబ్బకు మండలంలో ఇప్పటివరకు ముగ్గురు మృతి చెందారు ఉదయం ఉపాధి హామీ పనికి వెళ్లిన కూలీలకు ఎండ తీవ్రతతో అస్తవస్థ గురవుతున్నారు. ప్రభుత్వం పని జరిగే చోట ఎలాంటి భద్రత కల్పించకపోవడంతో కూలీలు వడదెబ్బతో మృతి చెందారు గతంలో అన్ని గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేవారు కానీ ఇప్పుడు అవి మర్చి పోయారు ఏదేమైనా బాలుడు ప్రతాపం తగ్గితేనే ప్రజలు గ్రామాలలో తమ పని తాను చేసుకుంటారని కొందరు ఎండ తీవ్రతకు పని చేయక ఇంట్లోనే ఉంటున్నారు దీంతో చాలా ఇబ్బంది పడుతున్నారు భానుడి ప్రతాపం ఎప్పుడు తగ్గుతుందోనని ఎదురుచూస్తున్నారు

# డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ విజయరమణరావు

## తెలంగాణ నూతన డీజీపీకి పెద్దపల్లి ఎమ్మెల్యే ఘన సత్కారం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్‌ను పెద్దపల్లి శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డీజీపీకి ఆయన పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియ జేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీనియర్ ఐపీఎస్ అధికారి అయిన సి.వి. ఆనంద్ విశేష సేవలందిస్తారని ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు పోలీసు శాఖ అందిస్తున్న సహకారాన్ని ఆయన కొనియాడారు.

# వార్తకు స్పందన..

## కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు స్థల పరిశీలన

చల్‌గల్‌ను సందర్శించిన డైరెక్టర్ జనరల్ వాలాంతరి అనిత

కలెక్టర్ సత్యప్రసాద్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేంద్రీయ విద్యాలయం జాడేది, స్థల కేటాయింపులో వివాదం అనే కథనంతో వార్త తెలుగు జాతీయ దినపత్రిక జిల్లా ఎడిషన్లో ఈనెల 21 గురువారం ప్రచరితం అయింది. దీంతో హైదరాబాద్ నుండి డైరెక్టర్ జనరల్ అనిత జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ జిల్లాలోని చల్‌గల్ గ్రామ సమీపంలో ఉన్న వాలాంతరి నీ సందర్శించారు. ఇందులోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూలు , కేంద్రీయ విద్యాలయము ఏర్పాటు చేయాలని స్థల పరిశీలన చేసి త్వరగా పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరతో పంట కొనుగోలు

## రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలను చివరి గింజ వరకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)తో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సి న అవసరం లేదని, రైతు సంక్షేమమే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని మంత్రి పేర్కొన్నారు. రైతులు పండించిన మొత్తం పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని తెలిపారు. గతంలో వివిధ కారణాలు చూపిస్తూ బస్తాకు 5 నుంచి 10 కిలోల కోతల పరిస్థితులు ఉండేవని, కానీ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అలాంటి కోతలు, పరిమితులు అనుమతించబోమని స్పష్టం చేశారు. రైతులు పండించిన చివరి గింజ వరి, మొక్కజొన్నను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన లారీలు, రవాణా ఏర్పాట్లు ప్రభుత్వం సిద్ధం చేసిందని మంత్రి వెల్లడించారు. అలాగే హమాలీలు, గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు తదితర మౌలిక సదుపాయాలు కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రైతులు కొంత సహనంతో అధికారులకు సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. అనవసర ఆందోళనలకు గురై తక్కువ ధరలకు పంటను అమ్ముకోవద్దని రైతులకు సూచించారు.

## వల్లంపట్లలో ఘనంగా మడేలేశ్వర స్వామి జాతర

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల గ్రామంలో శ్రీ మడేలేశ్వర స్వామి జాతర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రజక కులస్తుల కుల దైవానికి ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అంతే కాకుండా మహిళలు ఉదయాన్నే గ్రామ దేవత పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం డప్పు చప్పుళ్లతో బోనాలతో వెళ్లి స్వామి కి నైవేద్యం సమర్పించారు. పరిసర గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అలాగే సాంస్క ృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతర ఏర్పాట్లను కుల పెద్దలు, యువకులు సమిష్టిగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసే సేవలు కొనియాడారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు, మార్కెట్లో కూరగాయలు విక్రయించే పలువురికి పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్ష హనుమాన్లు, నాయకులు అక్కపల్లి బాలయ్య, ఒరుగంటి నర్సింలు, గంగి స్వామి, రామచంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కోటలింగం, ఆజం, ప్రభాకర్, రాజనర్సు, మేడ భాస్కర్, అక్కపల్లి రాజు, నరసింహారెడ్డి రాజబోయిన లచ్చయ్య, మల్యాల రాజు వీర్, నుసతుల్లా హుసేని లతోపాటు పలువురు పాల్గొన్నారు

## పంటల సాగుపై రైతులకు అవగాహన

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రహీంఖాన్‌పేట గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాబోయే పంటల సాగుపై రైతులకు గురువారం అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రియదర్శిని మరియు టీచింగ్ అసోసియేట్ సంధ్య రైతులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జి ప్రవీణ్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి రవళి, గ్రామ రైతులు పాల్గొన్నారు

## నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సభ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 22 వ తేదీన శుక్రవారం జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సభ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా చేపట్టనున్న జిల్లా స్థాయి సభ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలపై విస్తృత అవగాహన కల్పించడం, పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, స్థానిక సమస్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించడంతో పాటు రాబోయే రోజుల్లో చేపట్టబోయే ప్రభుత్వ పథకాల గురించి తెలియజేయడం, తదితర అంశాలపై ఈ సభ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి సభ సిరిసిల్ల పట్టణ రగుడు సమీపంలోని సాయి మణికంఠ



ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు నిర్వహించనున్నామని వెల్లడించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సాంస్క ృతిక కార్యక్రమాలను తిలకించడానికి జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తరలిరావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ రాజేందర్ రెడ్డి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, డీపీఆర్ఓ ఏడుకొండలు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడితోనే నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



కొండాపూర్ గ్రామములో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యములో గురువారం నిర్వహించడం జరిగింది. రైతులు భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వేయడం, పచ్చి రొట్ట ఎరువుల సాగు ద్వారా అధిక దిగుబడితో పాటు నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చనీ రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ పి మాధవి రైతులకు సూచించారు. భూసార పరీక్షలతో పాటు, సాగు నీటి పరీక్షలు ప్రతి రైతు చేసుకోవాలని, నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తూ భావితరాలకు సారవంతమైన నేలలను అందించాలని వివరించారు. ఆర్ఎన్ఆర్ 15048 రేడీలీ 1638, జై శ్రీ రామ్ వంటి వరి రకాలను సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ పరశు రాములు, ఏఓ అనుష, ఏఈఓ అఖిల, కళాశాల విద్యార్థులు ఆదిత్య, నిఖిల్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పింఛనుదారులు ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి

మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

సిరిసిల్ల మున్సిపాలిటీ 34వ వార్డు పరిధిలోని పింఛనుదారులందరూ తమ ఫేస్ రికగ్నైజేషన్ (ముఖ గుర్తింపు) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, అర్హులైన లబ్ధిదారులందరికీ ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరాయంగా పింఛను అందేలా చూసేందుకే ఈ ప్రత్యేక ప్రక్రియను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల భవిష్యత్తులో పింఛన్లు ఆగిపోకుండా ఉండాలంటే ఈ ముఖ గుర్తింపు ప్రక్రియ తప్పనిసరి అని పేర్కొన్నారు . వార్డులోని అవ్వాతాతలు, అన్నదమ్ములు, ఆడపడుచులు ఎవరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ఈ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కావున, లబ్ధిదారులందరూ ఆలస్యం చేయకుండా వైస్ చైర్మన్ కార్యాలయం వద్ద ఉన్న వార్డ్ ఆఫీసర్‌ను సంప్రదించి, తమ ఫేస్ రికగ్నైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని దార్ల సందీప్ పిలుపునిచ్చారు



## కేబుల్ ఆపరేటర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

తుంగతుర్తి. మే 21. ప్రభాతవా



మండల కేబుల్ ఆపరేటర్ల అసోసియేషన్ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వేముల రాంగోపాల్, ఉపాధ్యక్షుడిగా కత్తోజు భిక్షమాచారి, కార్యదర్శిగా కోటగిరి మహేష్, కోశాధికారిగా షేక్. యాసిన్, సభ్యులుగా సత్యనారాయణ, పవన్ కళ్యాణ్, నగేష్, అక్కినపల్లి నరేష్, వెంకన్నలను ఎన్నుకున్నారు. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన వారందరికీ రాంగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కేబుల్ ఆపరేటర్లు పెండెం వెంకన్న, రామ్మూర్తి, సుధాకర్, అశోక్, అబ్దుల్, నాగార్జున, మహేష్, రావణ్, అనిల్ పాల్గొన్నారు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

త్రిపురారం, మే 21. ప్రభాతవార్త:.

భారత మాజీ ప్రధాని, సాంకేతిక విప్లవ ప్రదాత స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చిమాళ్ళ బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 35 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు యువతని రాజకీయాల్లోకి ప్రోత్సహించేందుకు ఆయన చేసిన ప్రయత్నాల్లో భాగంగా అధికార వికేంద్రీకరణే లక్ష్యంగా 73, 74 వ రాజ్యాంగ సవరణ ల పంచాయతీరాజ్, నగరపాలిక సంస్థల బిల్లులను ప్రవేశపెట్టి రిజర్వేషన్ల ద్వారా స్థానిక పాలనలో యువతకు అవకాశాలు కల్పించిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాం చంద్రయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అనుముల వెంకట్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి నరేష్, సర్పంచులు ధనావత్ సైదా నాయక్, ఉబ్బపల్లి సతీష్, పా క్స్ మాజీ చైర్మన్ లు బాల్తి సత్యనారాయణ, అనుముల నర్సిరెడ్డి, నగిరి శ్రీనివాస్, నరోత్తం రెడ్డి, శేఖర్, పరశురాం తదితరులున్నారు

## 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన నేత రాజీవ్ గాంధీ

హాలియా, ప్రభాతవార్త, మే 21:

18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన నేత రాజీవ్ గాంధీ అని హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. గురువారం రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి అనుముల మండలం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశానికి ఐటి రంగాన్ని పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి అదే విధంగా 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కరేడ్ల నరసింహ, కాసర్ల గిరి, శ్రీహరి, శివ, అజయ్, బ్రహ్మి తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరం

-- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

-- జమ్మికుంట మార్కెట్ యార్డ్‌లో మక్కల కొనుగోలు కేంద్రాల పరిశీలన

-- మద్దతు ధర దక్కక దళారుల చేతిలో మోసపోతున్న అన్నదాతలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: అహోరాత్రులు శ్రమించి, చెమటోడ్చి పండించిన పంటను అమ్ముకోవడానికి అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారని, కాంగ్రెస్ సర్కార్ పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జమ్మికుంట మార్కెట్ యార్డ్‌లోని మక్క (మొక్కజొన్న) కొనుగోలు



కేంద్రాలను స్థానిక బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.... మార్కెట్ యార్డ్‌కు మక్కలు వచ్చి 20 రోజులు గడుస్తున్నా, కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కృష్ణారెడ్డి మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీనత వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గన్నీ బ్యాగులు సరఫరా చేయలేక, ధాన్యాన్ని తరలించడానికి కనీసం వాహనాలు ఏర్పాటు చేయక, తూకం వేయడానికి కేంద్రాలలో కూలీలను కూడా నియమించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుతో తలదించుకోవాలన్నారు. మొక్కజొన్న రైతులపై కాంగ్రెస్ సర్కార్ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మక్కల కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతులు మార్కెట్ యార్డులోనే పడిగాపులు కాస్తున్నారని, ఇదే అదునుగా భావించిన కొంతమంది దళారులు, ట్రేడర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. మక్కలకు కనీస మద్దతు ధర రూ. 2,400 ఉంటే.. కొంతమంది అధికారులు, ట్రేడర్లతో కుమ్మక్కై రైతుల నుంచి రూ. 1,600, రూ. 1,800లకే తక్కువ ధరకు పంటను కొనుగోలు చేస్తూ తీవ్రంగా మోసం చేస్తున్నారన్నారు. పంటలను సకాలంలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం, తమకు పట్టనట్టు వ్యవహరిస్తూ దళారులను పెంచి పోషిస్తోందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతాంగ సంక్షేమం, అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి లేదనే విషయం ఇలాంటి సంఘటనలతో స్పష్టమవుతోందన్నారు. రైతులకు అన్యాయం చేయకుండా ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని, యార్డులో ఉన్న మొక్కజొన్న పంటను మద్దతు ధర చెల్లించి పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. అధికారులు, ట్రేడర్లు కుమ్మక్కై రైతాంగాన్ని నిలువుదోపిడీ చేస్తున్న వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల రఘు, మాజీ జిల్లా కార్యదర్శి కనుమల్ల గణపతి, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు, మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచ్ పుప్పాల రాజారం, శీలం శ్రీనివాస్, పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బస్ డిపో క్రాస్ రోడ్ వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్, మహిళా మండల అధ్యక్షురాలు రాధ, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# జర్నలిజం కోర్సుకు ఆహ్వానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త: హుజురాబాద్ పట్టణంలోని మాతృశ్రీ డిగ్రీ, పీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను బీఏ జర్నలిజం కోర్సు కు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వల్లూరి రామారావు తెలిపారు. సోషల్ మీడియా, మాస్ మీడియా రంగాలలో రాణించాలనుకునే ఔత్సాహిక యువతి, యువకులు ఈ కోర్సులో ప్రవేశం పొంది ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందవచ్చని వారి సందర్భంగా సూచించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాలలో నేరుగా సంప్రదించి మరింత అదనపు సమాచారము పొందవచ్చని ఆయన అన్నారు.

# అవసరం మేరకు ఎరువులను వినియోగించుకోవాలి

సైదాపూర్, ప్రభాత వార్త: రైతులు పంట మార్పిడి తోపాటు అవసరం మేరకు ఎరువులను వాడాలని శాస్త్రవేత్త ఉమారాణి తెలిపారు. గురువారం మండలంలోని దుద్దనపల్లి గ్రామంలో సర్పంచ్ ఉడిగె విజయ రాజశేఖర్ ఆధ్వర్యంలో పీజేటీఏయూ వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ



సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు మేలైన శాస్త్రీయ సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. వానాకాలం సాగు కొరకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఈ. రజనీకాంత్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి తెలిపి మాట్లాడుతూ.... అవసరం మేరకు యూరియా వాడడం ద్వారా సాగు ఖర్చు తగ్గించడం, పంట వ్యర్థాలు కలియ దున్నడం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడం, నీటి ఆదా చేయడం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కలిగించారు. శాస్త్రవేత్త డాక్టర్ ఈ. ఉమారాణి మాట్లాడుతూ.... మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు సాగు, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పిడి, అవసరం మేరకే రసాయన ఎరువుల వాడకం అనే విషయాల పట్ల రైతులకు తెలిపారు. తరువాత ఈ నెల రోజులు పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని, నానో ఎరువుల వాడకంపై గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి రజనీకాంత్ తెలియచేశారు. సర్పంచ్ విజయ-రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మేలైన సాగు పద్ధతులు అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు తిరుపతి, వంశీ, రాజు, అభ్యుదయ రైతులు సుమారు 35 మంది పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రీ సర్వే చేసి అర్హులైన వారికి కేటాయించండి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను రీ సర్వే చేయడం ద్వారా అర్హులైన వారికి కేటాయించాలని మూడో వార్డు కౌన్సిలర్ గందె శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డిలు అన్నారు. గురువారం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. కిషన్ కు డబుల్ బెడ్ రూమ్ ల కేటాయింపు పై అర్హులైన వారికి ఇవ్వాలని కోరుతూ వారు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ హుజురాబాద్ మున్సిపాలిటీలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న లోపాలను సరిదిద్ది వెంటనే ఇండ్లు పంపిణీ చేయాలని అన్నారు. నిజమైన అర్హులకు ఇళ్లు అందకుండా, ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న వారికి లేదా ఒకే కుటుంబానికి చెందిన పలువురికి ఇండ్లు కేటాయించడం బాధాకరమన్నారు.



ముఖ్యంగా అనాథలు, వికలాంగులు, వితంతువులు వంటి నిరుపేద వర్గాలు నిర్లక్ష్యానికి గురవుతున్నరని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా మళ్లీ సర్వే నిర్వహించి పారదర్శకంగా ఇండ్లను కేటాయించాలని కోరారు. ప్రజలలో అనుమానాలు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అధికారులు, నాయకులు

చిగురుమామిడి, ప్రభాత వార్త: చిగురుమామిడి మండలంలోని కొండాపూర్, నవాబుపేట, ఇందుర్తి, ఒగులాపూర్, గునుకులపల్లె, ముదిమాణిక్యం, రామంచ, చిన్నముల్కనూర్ గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను హుస్నాబాద్ మార్కెట్ కమిటీ



చెర్మెన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఫుడ్ కార్పొరేషన్ అధికారులు,మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మార్క రాజ్ కుమార్, ఇందుర్తి సర్పంచ్ చింత పూల నరేందర్, డీసీసీ ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, డీసీసీ కార్యదర్శులు బదుకోలు దేవేందర్ రెడ్డి, సాంబారి బాబు,వివిధ గ్రామాల సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు, చిటుమల్ల రవీందర్, కూతురు రవీందర్ రెడ్డి, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, పూదరి వేణు,అందె సురేష్, రాములు,ఆయా గ్రామాల ఐకేపీ సభ్యులు, నాయకులు, రైతులు, హమాలీలు,ప్రజలు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వసతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల్లో 2026 సంవత్సరం కొండాపూర్లో 10,100 క్వింటాలు, నవాబుపేటలో 13,320 క్వింటాలు, ఇందుర్తిలో 9,120 క్వింటాలు, ఒగులాపూర్ లో 4,020 క్వింటాలు, ముదిమాణిక్యం లో 16000 క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని అధికారులు, నిర్వాహకులు తెలియ జేశారు. గత సంవత్సరం వరి ధాన్యం కంటే ఈసారి ప్రతి గ్రామంలో ఎక్కువ సంఖ్య లో ఈరోజు వరకు కొనుగోలు చేశామని తెలిపారు. ఇంకొక 4,5 రోజులల్లో అన్ని గ్రామాల్లో వడ్లను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని ఐకేపీ సభ్యులను చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, అధికారులు కోరారు. ఈ సంవత్సరం మండలంలో అన్ని గ్రామాల్లో ఎక్కువ వరి ధాన్యం దిగుబడి వచ్చినందువల్ల కొనుగోలు ఆలస్యం జరిగిందని సభ్యులు తెలిపారు.

# విద్యా శాఖ తీరుపై సోషల్ మీడియాలో అభ్యంతరాలు

చిగురుమామిడి, ప్రభాత వార్త: చిగురుమామిడి మండల అధికారులకు ప్రజాప్రతినిధుల కు రాజకీయ నాయకులకు తెలియజేసేది ఏమనగా ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన మహిళా సర్పంచ్ ల భర్త లు పేరు విషయం లో జీవో గెజిట్ కాపీ లు తెచ్చుకుని భార్య పేరు తో పాటు భర్త పేరు కూడా ఉండాలని తెచ్చుకోవడం సరే, చట్ట ప్రకారం అందరు ఒప్పుకోవాల్సిందే, కానీ అధికారిక కార్యక్రమం లో భార్య సీటు పక్కన భర్త సీటు ఉండాలి అనే జీవో కాపీ ఉందా ? మండల విద్యా శాఖ అధికారులు కొంచెం ఈ విషయం పై క్లారిటీ ఇవ్వగలరని గురువారం రోజున సోషల్ మీడియా వేదికైన వ్యాట్సాప్ లో పలువురు ప్రశ్నించారు. వివరాలు చూస్తే గురువారం రోజు ముల్కనూర్ గ్రామం లో బడి బాట కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తో పాటు వారి భర్త కు ఏ హోదాలో సీటు వేసి మాట్లాడించారు? ఇ ఒక్కటే కాదు ప్రతి గ్రామ సభ లో ఇట్లనే గ్రామ పంచాయతీ కి సంబందించిన అన్ని వ్యవహారాల్లో సర్పంచ్ గారి భర్త తలదూర్చటం, ఇది అధికారులకు కన్పించడం లేదా చట్టం అందరికి సమానం కాదా? వారికి మాత్రమే ఏమైనా ప్రత్యేక అధికారాలు కల్పించారా? కొంచెం అధికారులు దీనిపై వివరణ ఇవ్వగలరని ముల్కనూర్ గ్రామ యువకులు కొంతమంది వాట్సాప్ గ్రూపుల్లో అధికారులను ప్రశ్నించారు.

